# విలేఖరులు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా టుడే తెలంగాణ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను. అనుభవం ఆసక్తి గలవారు సంప్రదించండి

98665 32777

todaytelangananews6@gmail.com
www.todaytelangananews.com



TO-DAY TELANGANA
Telugu News Paper

# టుడే తెలంగాణ

తెలుగు దినపత్రిక — నిజం మా నైజం


పంచాంగం - 10 ఫిబ్రవరి 2026 - మంగళవారం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
ఉత్తరాయణం - శిశిర ఋతువు
మాఘ మాసం - కృష్ణపక్షం
సూర్యోదయం - ఉ. 6:48
సూర్యాస్తమయం - సా. 6:12
తిథి - అష్టమి ఉ. 7:27 వరకు , తరువాత నవమి
సంస్కృత వారం - భౌమ వాసరః
నక్షత్రం - విశాఖ ఉ. 7:49 వరకు
తరువాత అనురాధ
యోగం - ధ్రువ రా. 1:38o వరకు
కరణం - కౌలవ ఉ. 7:27 వరకు, కౌలవ ఉ. 7:27 వరకు
వర్జ్యం - మ. 12:25 నుండి మ. 2:13 వరకు
దుర్ముహూర్తం - ఉ. 9:05 నుండి ఉ. 9:50 వరకు, రా. 11:14 నుండి రా. 12:04 వరకు
రాహుకాలం - మ. 3:21 నుండి సా. 4:46 వరకు
యమగండం - ఉ. 9:39 నుండి ఉ. 11:05 వరకు
గుళికాకాలం - మ. 12:30 నుండి మ. 1:55 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 5:12 నుండి ఉ. 6:00 వరకు
అమృత ఘడియలు - రా. 11:11 నుండి రా. 12:59 వరకు
అభిజిత్ ముహూర్తం - మ. 12:07 నుండి మ. 12:53 వరకు


సంపుటి: 3 సంచిక: 132 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ మంగళవారం, ఫిబ్రవరి 10 2026 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,


## రెండేళ్ల అభివృద్ధిని చూసి
# ఓటేయండి

- పట్టణాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యం
- 12 ఏళ్ల బిజెపి పాలన, పదేళ్ల బిఆర్ఎస్ పాలన చూడండి
- రాష్ట్రంలో అనేక పథకాలతో అభివృద్ధి, సంక్షేమాన్ని చేపట్టాం
- మోడీకి మున్సిపల్ ఎన్నికలకు సంబంధం ఏమిటో
- తెలంగాణ రూపాయి ఇస్తే..42 పైసలే వాపస్ వస్తున్నాయి
- ఉత్తరాది బీహార్, యూపిలతో పోలిస్తే దారుణమైన పరిస్థితి
- దక్షిణాది రాష్ట్రాలపై కక్షగట్టిన ప్రధాని మోడీ
- దక్షిణాది సొమ్ముతో ఉత్తరాది రాష్ట్రాలకు సోకు
- ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు ఏం చేస్తున్నట్లు
- మీడియా సమావేశంలో గణాంకాలతో వెల్లడించిన సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,ఫిబ్రవరి 9:** మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్‌కు ఓటేయాలని, దీంతో మున్సిపాలిటీల్లో అభివృద్ధికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుందని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలన, 12 ఏళ్ల మోడీ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనను బేరీజు వేసుకుని అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసిన వేళ సిఎం రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలకు మోడీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. మోడీ ముఖం చూసి ఓటేయమని బిజెపి అడగడాన్ని ఎద్దేవా చేశారు. బిజెపి అధ్యక్షుడు ప్రచారంలో మిగతా2లో...

# సర్ ప్రక్రియను అడ్డుకోవద్దు

● బెంగాల్ సర్ ప్రక్రియపై సుప్రీం ఆదేశం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 9 :** బెంగాల్‌లో నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు సోమవారంనాడు కీలక వ్యాఖ్యలు చేసింది. 'సర్' ప్రక్రియకు అడ్డంకులు కల్పించే ఎలాంటి ప్రయత్నాలు చేయవద్దని రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టం చేసింది. ఏదైనా బెటర్‌మెంట్ చేయాల్సిన అవసరం వచ్చినట్లయితే తామే కల్పించుకుంటామని తెలిపింది. పశ్చిమబెంగాల్‌లో 'సర్' ప్రక్రియను మిగతా2లో...

# స్పీకర్ తీరుపై విపక్షాల ఆగరహం

- అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టే యోచన
- ఖర్గేతో వివిధ పక్షాల నేతల భేటీలో చర్చ



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 9 :** పార్లమెంటు బ్జడెట్ సమావేశాలు సజావుగా సాగకపోవడంతో ఇటు అధికార పక్ష సభ్యులు, అటు విపక్ష సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గందరగోళ పరిస్థితుల మధ్య ఉభయసభల కార్యకలాపాలకు తరచు అంతరాయం కలుగుతోంది. సభలో తమను మాట్లాడేందుకు అనుమతించడం లేదంటూ విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే యోచనలో విపక్షాలు ఉన్నట్టు విశ్వసనీయ మిగతా2లో...

## మధిరను రోల్ మోడల్‌గా
# తీర్చిదిద్దుతా...

- ● రాజకీయాలు కాదు..అభివృద్ధి ముఖ్యం
- ● ఎన్నికల ప్రచార సభలో డిప్యూటీ సిఎం భట్టి



మధిరలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, హైదరాబాద్ తరహాలో మోడరన్ మహాప్రస్థానం శ్మశానవాటిక నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నా మని తెలిపారు. మధిరకు కావాల్సింది రాజకీయాలు కాదని, కేవలం అభివృద్ధి మాత్రమేనని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలోని మధిర మున్సిపాలిటీలో


**ఖమ్మం,ఫిబ్రవరి 9 :** మధిర పట్టణ రూపురేఖలను పూర్తిగా మార్చే బాధ్యత తనదేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భట్టి విక్రమార్క భారీ రోడ్ షోలో పాల్గొన్నారు. మిగతా2లో...

## పదేళ్లలో చేయని అభివృద్ధి
# ఇప్పుడెలా చేస్తారు

- మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా మద్దతు మాకే
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ధీమా



**ఖమ్మం,ఫిబ్రవరి 9 :** రాష్ట్రంలో పదేండ్లు అధికారంలో ఉండి ఏమీ చేయలేనోళ్లు.. ఇప్పుడెట్ల అభివృద్ధి చేస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు, అధికారంలో ఉన్నప్పుడు దొర పోకడ తప్ప పేదోల కష్టాలు తెలు సుకో లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. రెండేళ్లలో ప్రజాప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. పంచాయితీల్లో మద్దుత తెలిపనట్లే మున్సిపల్ ఎన్నికల్లోనూ ప్రాజమద్దతు మిగతా2లో...





## 11న మున్సిపల్
# పరిధిలో సెలవు

**హైదరాబాద్,ఫిబ్రవరి 9 :** ఈ నెల11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఎన్నికలు జరిగే కార్పొరేషన్, మున్సిపాలిటీల పరిధిలో పనిచేసే ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలకు ఈ నెల 11న స్థానిక సెలవు దినంగా ప్రకటిస్తూ ఎన్నికల సంఘం అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కోసం వినియోగిస్తున్న విద్యాసంస్థలు, ప్రభుత్వ భవనాలు, ఇతర పబ్లిక్ బిల్డింగ్స్ అన్నింటికీ 10, 11 న స్థానిక సెలవు దినంగా ప్రకటించారు. ఓట్ల లెక్కింపులో భాగంగా ఈ నెల 11 నుండి 13 వరకు సెలవులు ప్రకటిస్తూ జారీ చేశారు.

## ముగిసిన మున్సిపల్ ఎన్నికల
# ప్రచారపర్వం

● 116 మున్సిపాలిటీలు ,7 మున్సిపల్ కార్పొరేషన్లలో హోరెత్తిన ప్రచారం ● 11న పోలింగ్‌కు ఎన్నికల సంఘం సర్వం ఏర్పాట్లు




**హైదరాబాద్,ఫిబ్రవరి 9 :** తెలంగాణ రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రచార పర్వం ముగిసింది. చివరిరోజు ఉధృతంగా ప్రచారం సాగింది. కాంగ్రెస్ నుంచి మంత్రులు తమ ప్రాంతా ల్లో ప్రచారం నిర్వహించారు. బిజెపి, బిఆర్ఎస్ నేతలు కూడా ప్రచారంలో దూసుకుపోయారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఎన్నికల ప్రచారానికి తెరపడింది. అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ సత్తా నిరూపించుకునేందుకు ఈ ఎన్నికలను సెమీ ఫైనల్స్‌గా భావిస్తున్నా యి. అగ్రనేతల పర్యటనలు, రోడ్ షోలు, ఇంటింటి ప్రచారంతో ఇన్నాళ్లూ మార్మోగిన వీధులన్నీ ఇప్పుడు నిశ్శబ్దంగా మారాయి. మిగతా2లో...

## రెండేళ్ల తరవాత మళ్లీ
# అధికారం మాదే...


- ● పాలన చేతకాక...హామీలను అటకెక్కించారు
- ● హామీల అమలుకు నిలదీస్తూనే ఉంటాం
- ● భూపాలపల్లి ప్రచారంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్



**జయశంకర్ భూపాలపల్లి,ఫిబ్రవరి 9 :** రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.రెండేళ్ల తర్వాత ఎగిరేది గులాబీ జెండానే అని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను తిట్టినోళ్లు ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టమని హెచ్చరించారు. మా కార్యకర్తల జోలికొస్తే ఊరుకోమని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారానికి చివరి రోజు భూపాలపల్లిలో కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మిగతా2లో...

## రెండేళ్ల పాలనలో కాంగ్రెస్
# చేసింది శూన్యం

- 420 హామీలు ఇచ్చి ఒక్క హామీనీ అమలు చేయలేదు
- మెదక్ పర్యటన అంటూనే వణుకుతున్న రేవంత్
- దుబ్బాక ప్రచారంలో సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట,ఫిబ్రవరి 9 :** రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే విమర్శించారు. 420 హామీలు ఇచ్చి ఒక్క హామీని అమలు చేయకుండా మోసం చేశారని మండిపడ్డారు. మెదక్ రావాలంటే రేవంత్ రెడ్డికి భయం పట్టుకుందని హరీశ్‌రావు అన్నారు. అన్ని జిల్లాలు తిరుగుతున్న రేవంత్ రెడ్డి ఉమ్మడి మెదక్‌కు వచ్చేందుకు ముఖం లేదని విమర్శించారు.ఇక్కడ హరీశ్‌రావు ఉన్నాడని భయపడుతున్నాడని తెలిపారు. మహిళలకు ఫ్రీ బస్సు ఇచ్చారు.. కానీ రేవంత్ పాలన అంత తుస్సే అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిద్దిపేట జిల్లా దుబ్బాక మిగతా2లో...

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# రెండేళ్ల అభివృద్ధిని చూసి ఓటేయండి

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నా రాస్ట్రానికి ఒక్క పైసా ఉపయోగం లేదన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా నిలుస్తూ భారీగా పన్నులు చెల్లిస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి దక్కాల్సిన వాటాలో తీవ్ర అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తూ ఉత్తరాది రాష్ట్రాలకు కేంద్రం పెద్దపీట వేస్తోందని ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా పన్నుల పునఃపంపిణీలో కేంద్రం అనుసరిస్తున్న తీరును ఆయన గణాంకాలతో సహా ఎండగట్టారు. తెలంగాణ నుంచి కేంద్రానికి వెళ్తున్న ప్రతి రూపాయికి ప్రతిఫలంగా రాష్ట్రానికి కేవలం 42 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని, ఇది రాష్ట్ర ప్రయోజనాలపై గొడ్డలి పెట్టు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర పన్నుల వాటా పంపిణీలో ఉత్తరాది రాష్ట్రాలకు అందుతున్న నిధులపై సీఎం రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. తెలంగాణ వంటి అభివృద్ధి చెందుతున్న రాష్ట్రానికి నుంచి నిధులను సేకరించి, ఇతర రాష్ట్రాలకు కట్టబెడుతున్నారని ఆయన విమర్శించారు. ఉత్తరప్రదేశ్ రూపాయి పన్ను చెల్లిస్తే కేంద్రం ఆ రాష్ట్రానికి 2 రూపాయలు తిరిగి ఇస్తోందని, ఇక బీహార్ విషయానికొస్తే రూపాయికి బదులుగా ఏకంగా 6 రూపాయలు నిధులుగా వెళ్తున్నాయని ఆయన వివరించారు. ఈ స్థాయి వివక్షపై తెలంగాణ నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడైనా పార్లమెంట్‌లో నోరు మెదిపారా అని ఆయన నిలదీశారు. రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలను గెలిపించినందుకు తెలంగాణకు మీరు చేసిన మేలేమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పైకి విమర్శలు చేసుకుంటున్నప్పటికీ, లోపల మాత్రం ఆ రెండు పార్టీలు ఒక్కటేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో కేంద్రం ప్రవేశపెట్టిన వివాదాస్పద రైతు వ్యతిరేక చట్టాలకు బీఆర్ఎస్ బేషరతుగా మద్దతు తెలిపిందని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా, నోట్ల రద్దు సమయంలో కేసీఆర్ అసెంబ్లీని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి మరీ ప్రధాని మోదీని అభినందించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. మోదీ ప్రేమలో అమరత్వం పొందుతానని గతంలో కేసీఆర్ చెప్పలేదా అని ఆయన ఎద్దేవా చేశారు. పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగినట్లుగా వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధం బయటపడదని అనుకుంటున్నారని, కానీ బీఆర్ఎస్ , బీజేపీ మధ్య పక్కాగా 'క్విడ్ ప్రో కో' ఒప్పందం నడుస్తోందని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

అత్యంత ఖరీదైన ఫార్ములా-ఈ కారు రేస్ అక్రమాలకు సంబంధించిన ఫైల్స్ ఈడీ వద్ద ఉన్నా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవినీతిపై సీబీఐకి ఫిర్యాదు చేసినా కేంద్రం ఉదాసీనంగా వ్యవహరించడం వెనుక ఉన్న మర్మమేమిటని అడిగారు. బీఆర్ఎస్ నాయకులను కాపాడేందుకే బీజేపీ ఈ కేసులను అటకెక్కించిందని రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం తన ప్రభుత్వం పోరాటం కొనసాగిస్తుందని, కేంద్రం నుంచి రావాల్సిన ప్రతి పైసాను సాధించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# సర్ ప్రక్రియను అడ్డుకోవద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఫిబ్రవరి 14 నుంచి 21వ తేదీ వరకూ మరో వారం పొడిగిస్తున్నట్టు పేర్కొంది. ఏవైనా ఆదేశాలు, స్పష్టత అవసరమైతే మేమే జారీ చేస్తాం. అంతేకానీ సర్ పక్రియను అడ్డుకోవడాన్ని మాత్రం అనుమతించం. అన్ని రాష్ట్రాలు దీన్ని అర్థం చేసుకోవాలి' అని సీజేఐ సూర్యకాంత్ స్పష్టం చేశారు. బెంగాల్‌లో ఎస్ఐఆర్ పక్రియను సవాలు చేస్తూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు తాజా వ్యాఖ్యలు చేసింది. సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం పంచోలితో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఎస్ఐఆర్ పక్రియలో 8,500 మంది ఆఫీసర్లు పాల్గొంటున్నట్టు విచారణ సందర్భంగా సీజేఐ పేర్కొన్నారు. ఈ పని ముందే చేసి ఉంటే తాము ఆమోదించి ఉండేవాళ్లమన్నారు. మైక్రో-అబ్జర్వర్ల స్థానంలో ఉపయోగించుకుంటున్న 8,000 మంది గ్రూప్-బి అధికారుల పేర్లు పంపడంలో ఎందుకు జాప్యం జరిగిందని బెంగాల్ ప్రభుత్వాన్ని సీజేఐ ప్రశ్నించారు. ఫిబ్రవరి 4న తాము ఆదేశాలిస్తే ఫిబ్రవరి 7వ తేదీ మధ్యాహ్నం 12 గంటల వరకూ ఎందుకు పంపించలేదని మమతాబెనర్జీని ప్రస్తావిస్తూ ప్రశ్నించారు. బెంగాల్ ప్రభుత్వం తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ తన వాదన వినిపిస్తూ, ఎన్నికల కమిషన్ ఎప్పుడూ బి-గ్రూప్ ఆఫీసర్లను అడగలేదని, అలాంటి రిక్వెస్ట్ కూడా ఎప్పుడూ చేయలేదని చెప్పారు. ఓటర్ల స్థానికతను నిరూపించుకునేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం ఇవ్వడం లేదని బెంగాల్ ప్రభుత్వ న్యాయస్థానం దృష్టికి తెచ్చింది. దీంతో డాక్యుమెంట్ల వెరిఫికేషన్, ఎన్నికల తుది జాబితా గడువును మరో వారం రోజుల పాటు ఫిబ్రవరి 21 వరకూ పొడిగిస్తున్నట్టు ధర్మాసనం పేర్కొంది.

# స్పీకర్ తీరుపై విపక్షాల ఆగరహం

(మొదటి పేజీ తరువాయి)

వర్గాలు తెలిపాయి. ఇప్పటికే నోటీసులు కూడా ఇచ్చినట్టు చెబుతున్నారు. విశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలంటే 14 రోజుల ముందుగా నోటీసులు ఇవ్వాలి. ఆప్రకారం బడ్జెట్ రెండో విడత సమావేశాల్లో అవిశ్వాస తీర్మనం సభలో చర్చకు వచ్చే అవకాశం ఉంటుంది. బడ్జెట్ తొలి విడత సమావేశాలు జనవరి 28న ప్రారంభమై ఫిబ్రవరి 13తో ముగియనున్నాయి. రెండో విడత సమావేశాలు మార్చి 9న తిరిగి ప్రారంభమై ఏప్రిల్ 2 వరకూ జరుగుతాయి. కాగా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కార్యాలయంలో సోమవారం ఉదయం జరిగిన సమావేశంలో అవిశ్వాస తీర్మానంపై నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. టీఎంసీ, డీఎంకే, వామపక్షాలు, సమాజ్‌వాదీ పార్టీ, శివసేన (యూబీటీ), ఎన్‌సీపీ (ఎస్పీ) తదితరల పార్టీల ఎంపీలు ఈ సమావేశంలో పాల్గొన్నట్టు సమాచారం. మరోవైపు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై దాడికి సిద్ధమయ్యామంటూ తమపై అసత్య ఆరోపణలు చేయడాన్ని కాంగ్రెస్ మహిళా ఎంపీలు ఖండించారు. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా తాము నిరసన తెలిపామని, హింసకు దిగాలని తాము అనుకోలేదని, విపక్షాలను ఎదుర్కొనే ధైర్యం ప్రధానికి లేకపోవడం వల్లే భయపడి సభకు రాలేదని మహిళా ఎంపీలు ఆ లేఖలో పేర్కొన్నారు. లోక్‌సభ స్పీకర్ నిష్పక్షపాతంగా ఉండాలన్నారు. ఎంపిక చేసి మరీ 8 మంది విపక్ష ఎంపీలపై సస్పెన్షన్ వేటు వేశారని, మాజీ ప్రధానులపై బీజేపీ ఎంపీ అనుచిత వ్యాఖ్యలు చేస్తే పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ఎంపీ జోతిమణి, పలువురు మహిళా ఎంపీలు ఈ లేఖపై సంతకాలు చేశారు.

# పదేళ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడెలా చేస్తారు

(మొదటి పేజీ తరువాయి)

తమకు ఉందన్నారు. చివరి రోజు ఆయన సుగిగాలి పర్యటనలతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో కేసీఆర్ వరి వేస్తే ఉరేనని చెప్పారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సన్నబియ్యం పండించే రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ డబ్బులు కూడా చెల్లిస్తున్నామన్నారు. 'ప్రస్తుతం ఉన్నది దొరల పాలన కాదు.. బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీల సంక్షేమ ప్రభుత్వం' అన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం పంపిణీ చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క డబుల్ బెడ్‌రూం ఇల్లు కూడా ఇవ్వకుండా కమీషన్ల కోసం రూ. లక్ష కోట్లతో కాళేశ్వరం కట్టారని విమర్శించారు. మొదట విడతగా రాష్ట్రంలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని, ఏప్రిల్‌లో రెండో విడతతో పాటు మరో మూడు విడతల్లో ఇండ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. గత సర్కార్ మూతపడ్డ కోళ్లఫామ్స్, రైస్‌మిల్లుల్లో హాస్టళ్లు ఏర్పాటు చేస్తే.. తమ ప్రభుత్వం మాత్రం రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తోందన్నారు.

# అక్రిడిటేషన్ కోసం దరఖాస్తులు ఆహ్వానం..

**సిద్ధిపేట,ఫిబ్రవరి 9:**

2026-28 కి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్ లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ హైమావతి తెలిపారు. అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేస్తామని, జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను డీపీఆర్వో ఆఫీస్ లో సమర్పించాలన్నారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ ద్వారా ఈనెల 9 నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ చేసింది శూన్యం

(మొదటి పేజీ తరువాయి)

మున్సిపాలిటీలో హరీశ్‌రావు పర్యటించారు. చెల్లాపూర్ వార్డులో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. తెలంగాణను తెచ్చిన కేసీఆర్‌ను రేవంత్ తిడుతున్నాడని హరీశ్‌రావు మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం తెచ్చి అభివృద్ధి పథకాలు అమలు చేయడం కేసీఆర్ తప్పా అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్‌ను తిడితే ఓట్లు రావని.. పథకాలు అమలు చేస్తే వస్తాయని హితవుపలికారు. బూతులు మాట్లాడే రేవంత్‌కు పోలింగ్ బూత్‌లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పంద్రాగస్టుకల్లా రుణమాఫీ పూర్తి చేస్తానని దేవుళ్లపై రేవంత్ రెడ్డి ఒట్లు పెట్టిండని హరీశ్‌రావు గుర్తుచేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, గ్యారంటీలు, గారడీలపై మెదక్ ప్రజలు నిలదీస్తారని ఇటువైపు చూడటం లేదని పేర్కొన్నారు. మెదక్‌లో రేవంత్ రెడ్డి ఒక్క వార్డులో కూడా గెలవదని తెలిపారు. రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ లేదు కానీ.. స్కామ్ క్యాలెండర్ అయితే ఇచ్చిండని విమర్శించారు. ప్రతి నెల ఏదో ఒక కుంభకోణం తెరపైకి తీసుకొచ్చాడని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డికి సురుకుపెట్టాలని అన్నారు. దుబ్బాక ఓటర్ల దెబ్బకు రేవంత్ రెడ్డికి దిమ్మ తిరగాలని అన్నారు. అలా కాకుండా కాంగ్రెస్‌కే ఓటేస్తే.. పథకాలు ఎగబెట్టినా నాకే ఓట్లు వేశారని రేవంత్ రెడ్డి అంటారని తెలిపారు. దుబ్బాకలో కాంగ్రెస్ ఏదైనా అభివృద్ధి చేస్తే చూపించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో డబ్బులు పంచి గెలవాలని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడని తెలిపారు. కేసీఆర్ ఇచ్చిన పథకాలు, అభివృద్ధితో పోలిస్తే ఈ డబ్బులు ఎంత అని ప్రశ్నించారు. రెండేళ్లలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. దుబ్బాకను ఇంకా అభివృద్ధి చేసే బాధ్యత తమదేనని హామీ ఇచ్చారు. ఆరు గ్యారంటీలు అమలు కావాలంటే రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి నోరు విప్పితే బూతు లు తప్ప మంచిమాట రాదని అన్నారు. కేసీఆర్ హయాంలో భూముల విలువ పెరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక భూముల ధరలు తగ్గడమే కాదు.. తెలంగాణ ప్రతిష్ట కూడా దిగజారిందని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి చేతిలో మోసపోని మనిషే లేడని పేర్కొన్నారు. హామీలు, గ్యారంటీల పేరుతో మోసం చేసి కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చారని విమర్శించారు. తెలంగాణ భవిష్యత్ గురించి ఆలోచించి ఓటేయాలని పిలుపునిచ్చారు.

# ఎన్నికల్లో సమన్వయంతో ముందుకు సాగాలి

- ప్రతి ఒక్కరూ ఓటేసాలా చూసుకోవాలి
- పార్టీ నేతలకు సిఎం రేవంత్ దిశానిర్దేశం



**హైదరాబాద్,ఫిబ్రవరి 9 :** మున్సిపల్ ఎన్నికల్లో నేతలు సమన్వయంతో ముందుకెళ్లాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఎన్నికల ప్రచారం, ఇతర అంశాలపై కాంగ్రెస్ ముఖ్యనేతలు, మంత్రులతో సీఎం జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పార్టీ స్థితిగతులపై సీఎం రేవంత్ ఆరా తీశారు. బలహీనంగా ఉన్న మున్సిపాలిటీల్లో పోలింగ్ వ్యూహంపై చర్చించారు. స్థానిక నేతల నేతృత్వంలో పోల్ మేనేజ్‌మెంట్ జరిగేలా చూడాలని మంత్రులకు సూచించారు. ప్రతి ఓటరూ పోలింగ్ కేంద్రానికి వచ్చేలా చూడాలన్నారు. ఇవాళ, రేపు ఓటర్లకు నేతలు అందుబాటులో ఉండాలని రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు.ప్రతి ఓటరు బూత్ దగ్గరకు చేరుకునేలా చూడాలన్నారు. ఏమరుపాటు పనికిరాదన్నారు. ప్రతి ఒక్కరూ ఓటేసాల చూడాలన్నారు.

# ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారపర్వం

(మొదటి పేజీ తరువాయి)

ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్‌లో ఓటర్లు ఎవరికి పట్టం కడతారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ ఎన్నికల్లో ఓటర్ల బలం గణనీయంగా ఉంది. మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో 2,996 వార్డులు, డివిజన్లకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి మొత్తం 52,43,023 మంది ఓటర్లు సిద్ధంగా ఉన్నారు. ఇందులో పురుష ఓటర్ల సంఖ్య 25,62,639 కాగా, 26,80,014 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం ఈ ఎన్నికల్లో కీలక పరిణామంగా కనిపిస్తోంది. వీరితో పాటు మరో 640 మంది ఇతర ఓటర్లు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం పటిష్టమైన ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 8,195 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. బ్యాలెట్ పద్ధతిలో జరిగే ఈ ఎన్నికల కోసం 16,031 బ్యాలెట్ బాక్సలను సిద్ధం చేశారు. పోలింగ్ పక్రియను పర్యవేక్షించేందుకు 1,379 మంది రిటర్నింగ్ ఆఫీసర్లు (ఖీక్ష), 1,547 మంది సహాయ రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించారు. క్షేత్రస్థాయిలో 9,560 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు (ఖక్ష), 31,428 మంది ఇతర సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు. ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్సలను భద్రపరచడానికి 137 స్టాం÷-రగ్ రూమ్‌లు, ఫలితాల లెక్కింపు కోసం 136 కౌంటింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు.ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రభుత్వం భారీ భద్రతను ఏర్పాటు చేసింది. సుమారు 25,000 మంది పోలీసు సిబ్బందితో రాష్ట్రవ్యాప్తంగా నిఘా పెంచారు. ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించిన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించారు. ఎన్నికల పక్రియలో పూర్తి పారదర్శకతను పాటించేందుకు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్ సదుపాయాన్ని కల్పించారు. దీని ద్వారా ఎన్నికల సంఘం అధికారులు నేరుగా పోలింగ్ సరళిని పర్యవేక్షించవచ్చు. మొత్తం 12,993 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న ఈ ఎన్నికల్లో గెలుపు ఎవరిని వరిస్తుందో చూడాలి.ఫిబ్రవరి 11న పోలింగ్ ముగిసిన తర్వాత, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు. ఆ తర్వాత 14న మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూ టీ మేయర్లతో పాటు మున్సిపల్ చైర్మన్ , డిప్యూటీ చైర్మన్ల ఎన్నిక పక్రియ జరుగుతుంది. చివరగా ఫిబ్రవరి 16న కొత్తగా ఎన్నికైన వార్డు సభ్యుల ప్రమాణ స్వీకా రం, ప్ర త్యేకసమావేశంతోఈ ఎన్నికల పక్రియ పూర్తి కానుంది.

# ముగిసిన జిహెచ్‌ఎంసి పదవీకాలం

- మేయర్ విజయలక్ష్మికి సన్మానం



**హైదరాబాద్,ఫిబ్రవరి9 :** నగర కార్పొరేటర్లు, అధికారుల సమష్టి కృషితో ఐదేళ్లలో నగరాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. తన పదవి కాలంలో కమిషనర్, అధికారులు అందించిన సహకారాన్ని మరువలేనని చెప్పారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ చివరి సమావేశం నిర్వహించారు. ఎజెండా అంశాల్లోని 9 ప్రతిపాదనలకు, 11 అదనపు అంశాలకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. ఇటీవల అహ్మదాబాద్, రాజ్‌కోట్ పురపాలక సంఘాల్లో మేయర్ ఆధ్వర్యంలో పర్యటించిన కార్పొరేటర్ల బృందం.. అక్కడ గుర్తించిన ఉత్తమ విధానాలతో కూడిన సమగ్ర అధ్యయన నివేదికను కమిషనర్ ఆర్వీ కర్ణన్‌కు అందజేసింది. స్టాండింగ్ కమిటీ ఆమోదించిన పనులు పూర్తి చేస్తామని కర్ణన్ తెలిపారు. కార్పొరేటర్లు లేవనెత్తిన ప్రజా సమస్యలను చాలా వరకు పరిష్కరించామని వెల్లడించారు. ఈ సందర్భంగా మేయర్ పదవీకాలం పూర్తి కావడంతో విజయలక్ష్మిని ఆమె ఛాంబర్‌లో సన్మానించారు.

# రెండేళ్ల తరవాత మళ్లీ అధికారం మాదే...

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. హామీలు అమలు చేయాలని బరాబర్ అడుగుతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకూ వెంటపడుతూనే ఉంటామని తెలిపారు. అబద్ధపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎన్నికల్లో గెలిస్తే కల్యాణలక్ష్మీ డబ్బులతో పాటు తులం బంగారం ఇస్తానని అబద్దాలు చెప్పిండని అన్నారు. కానీ ఇప్పుడు మొఖం బాగోలేక అద్దం పగులగొట్టినట్లుగా రేవంత్ రెడ్డి తీరు ఉందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఉన్నప్పుడు డిసెంబర్‌లోనే రైతుబంధు పడేదని గుర్తుచేశారు. ఇప్పుడు ఫిబ్రవరి వచ్చినా రైతుబంధు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. భూపాలపల్లి జిల్లాను రద్దు చేయనని రేవంత్ రెడ్డి అంటున్నాడని కేటీఆర్ తెలిపారు. నువ్వు పెట్టినవా తీసేయడానికి.. రెండేళ్లలో ఈ పొట్టోడు ఏం పీకిండని ప్రశ్నించారు. జిల్లాను రద్దు చేస్తే నీ వీపు చింతపండు చేస్తారని హెచ్చరించారు. భూపాలపల్లి జిల్లాను తెచ్చింది అభివృద్ధి చేసింది కేసీఆర్ అని తెలిపారు. సింగరేణి కాంట్రాక్టులను రేవంత్ రెడ్డి తన బామ్మర్దికి కట్టబెట్టిండని పేర్కొన్నారు. బొగ్గు కుంభకోణం బయటపెట్టామని ఫేక్ నోటీసులు ఇచ్చారని తెలిపారు. ఓటుకు నోటు కేసులో ఆధారాలు ఉండకూడదని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో నిప్పు పెట్టి తగులబెట్టారని మండిపడ్డారు. తెలంగాణను ఆగం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్‌కు ఎందుకు ఓటేయాలని గల్లా పట్టుకుని అడగండని ఓటర్లకు పిలుపునిచ్చారు. తులం బంగారం ఎప్పుడిస్తావని అడగాలన్నారు. రేవంత్ రెడ్డికి ఓటుతోనే కర్రుకాల్చి వాత పెట్టాలన్నారు. బూతుల ముఖ్యమంత్రికి పోలింగ్ బూత్‌లోనే బుద్ధి చెప్పాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి అన్ని వార్డుల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఇదిలావుంటే అసలు కాంగ్రెస్ వాళ్లు మసకబడితే నకిలీ తెలుగుదేశపోడు ముఖ్యమంత్రి అయ్యిండని రేవంత్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జయశంకర్ భూపాలపల్లిలో కేటీఆర్‌తో కలిసి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో అసలైన కార్యకర్తలు, నాయకులకు విలువ లేదన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ వాళ్ల మీద పెత్తనం చేసుకో అంతే కానీ కేసీఆర్‌ను ఒక్క మాటంటే బిడ్డా ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు.

# మధిరను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా...

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మధిర పట్టణ అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత 10 సంవత్సరాలుగా మధిర మున్సిపాలిటీలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజల ఆశీస్సులు, సహకారంతో మధిర మున్సిపాలిటీలోని అన్ని వార్డులను కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థుల గెలుపు రాజకీయాల కోసం కాదని.. అభివృద్ధి కోసమే అని చెప్పారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్-టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. డబ్బు ప్రధానం కాదని.. అభివృద్ధే ప్రధానమని, వ్యక్తులకన్నా వ్యవస్థలే ముఖ్యమని డిప్యూటీ సీఎం వివరించారు. మధిర మున్సిపాలిటీని రాష్ట్రానికి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. ఏ అవసరం ఉన్నా ప్రజలందరికీ అండగా నిలుస్తానని చెప్పారు. విజ్ఞులైన ప్రతి ఒక్కరూ మధిర అభివృద్ధిపై తమ ఆలోచనలు పంచుకోవాలని కోరారు. మహిళలను వడ్డీలేని రుణాలతో స్వయం ఉపాధి వ్యాపారస్తులుగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

TO-DAY TELANGANA Telugu News Paper
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# తెలంగాణలో హత్యలు, దారుణాలు పెరిగాయి సీఎం రేవంత్‌పై డీకే అరుణ ధ్వజం



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 9, :** సీఎం రేవంత్‌రెడ్డిపై( బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ(తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దారుణాలు పెరిగిపోయాయని ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత ట్యాక్స్‌లు పెంచేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమవుతోందని ఆరోపించారు. రాష్ట్ర ఖజానాలో చిల్లిగవ్వ లేదని చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమవుతోందని విమర్శించారు.కేంద్ర నిధులు అవసరం.మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని అరుణ తెలిపారు. అన్ని మున్సిపాలిటీల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించానని చెప్పుకొచ్చారు. మహబూబ్‌నగర్ కార్పొరేషన్, భూత్‌పూర్, జడ్చర్ల మున్సిపాలిటీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ నిధులు అవసరముందని ఎంపీ అన్నారు.అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్.మహబూబ్‌నగర్ చుట్టుపక్కల గ్రామాలు విలీన గ్రామాలుగా కలిశాయని ఎంపీ అరుణ వివరించారు. కార్పొరేషన్ అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ కూడా అవసరం ఉందని చెప్పుకొచ్చారు. పట్టణాల్లో స్లమ్ ఏరియాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థులు ఎన్నికల్లో గెలవగానే సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు. అవినీతి రహిత, పారదర్శకమైన పాలన అందించ డమే బీజేపీ లక్ష్యమని ఉద్ఘాటించారు. ప్రతి వార్డులో డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ తదితర అంశాలపై దృష్టి సారించి.. కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. బీజేపీ మేనిఫెస్టోను ప్రజలకు అనుకూలంగా తయారుచేసి, అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని డీకే అరుణ పేర్కొన్నారు.

# పాలమూరు బరిలో అతివల హవా – అభ్యర్థి నుంచి ఓటరు వరకు స్త్రీదే ఆధిపత్యం



**పాలమూరు :** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో మహిళలు తమ సత్తా చాటుతున్నారు. మహిళలంతా ఇంటికే పరిమితం కాకుండా ప్రతి రంగంలోనూ పురుషులతో సమానంగా పోటీపడుతున్నారు. తాజాగా రాజకీయాల్లోనూ తమ బలాన్ని నిరూపించుకునేందుకు ముందుకొస్తున్నారు. ఓటర్ల నుంచి అభ్యర్థుల వరకు, వార్డు సభ్యుని పదవి నుంచి మేయర్ పదవి వరకు దాదాపు అన్నిచోట్లా మహిళలే ఉంటున్నారు.పెరిగిన మహిళ ఆధిక్యం : ఉమ్మడి జిల్లాలోని కార్పరేషన్?లో 18 మున్సిపాలిటీలు, 376 వార్డులకు 1,574 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. వారిలో పురుషుల కంటే అధికంగా మహిళలే బరిలో ఉన్నారు. 742 మంది పోటీలో ఉంటే అందులో 832 మంది మహిళలే ఉన్నారు. సామాజిక వర్గాల వారీగా చూసినా మహిళలకే అధిక ప్రాధాన్యం దక్కింది.యువతులు, గృహిణిలు కూడా :అలాగే 18 మంది యువతులు కూడా తమ చదువు కొనసాగిస్తూనే రాజకీయాలోకి అడుగుపెడుతున్నారు.బరిలో మహిళా గ్రాడ్యుయేట్లు : పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో 51 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్లు. అందులో 41 మంది మహిళలు. బరిలో దిగిన గ్రాడ్యుయేట్లు, అండర్? గ్రాడ్యుయేట్లలోనూ మహిళలదే పైచేయిగా ఉంది. ఉమ్మడి మహబూబ్ నగర్‌లో 21 ఏళ్ల పిన్న వయస్కురాలైన అభ్యర్థి, 84 ఏళ్ల అతిపెద్ద వయసున్న అభ్యర్థి ఇద్దరూ మహిళలే. ఈ ఎన్నికల్లో బీసీలు 939 మంది పోటీ పడితే అందులో 538 మంది మహిళలే. అయితే ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల్లో మాత్రం మహిళలతో పోల్చితే పురుషుల సంఖ్యే అధికంగా ఉంది.అభ్యర్థులే కాదు గెలిపించే వారు కూడా : రాష్ట్రంలో 11వ తేదీన జరగనున్న ఏడు నగర పాలక సంస్థలు, 116 పురపాలక సంఘాల ఎన్నికల్లో మొత్తం 12,944(ఏకగ్రీవాలతో కలిపి) మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మొత్తం పోటీదారుల్లో 6,508 మంది (50.27శాతం) మహిళా అభ్యర్థులు ఉన్నారు. పురుష అభ్యర్థులు 6,436 (49.73 శాతం) మంది. కేవలం అభ్యర్థులే కాదు ఎన్నికల్లో గెలుపోటములను నిర్ణయించే ఓటర్లలోనూ ఉమ్మడి జిల్లాలో మహిళలదే పైచేయి. ఉమ్మడి జిల్లాలో అత్యధిక ఛైర్మన్ పదవులు మహిళలకే దక్కడంతో వారికి ఈసారి ప్రాధాన్యం పెరిగింది.ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థులు వీరే : అలాగే కొంత మంది మహిళలు ఎటువంటి పోటీ లేకుండా ఏకగ్రావంగా ఎన్నికయ్యారు. దీనికి సంబంధించిన వివరాలను రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్ఈసీ) ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ తరఫున చౌటుప్పల్‌లో చింత ఉమామహేశ్వరి అనే అభ్యర్థి (17వవార్డు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హాలియాలో పిల్లి చంద్రకళ(10), ఎదులాపురంలో తమ్మినేని మంగతాయి (15), హుజూర్‌నగర్‌లో నాగలక్ష్మి(3), కోదాడలో దేవరపల్లి మల్లేశ్వరి(11), వై.కుసు మకుమారి(31), కట్టెబోయిన జ్యోతి (21), మెదక్‌లో గొడల మానస(32), వికారాబాద్‌లో అనంత రెడ్డి(1), యాదగిరిగుట్టలో గుండిపల్లి వాణి (10)లు ఎన్నిక ఏకగ్రీవమైంది.ప్రచారాల్లో చురుగ్గా మహిళా అభ్యర్థులు : బీఆర్ఎస్ తరఫున వికారాబాద్‌లో విజయలక్ష్మి (15వ వార్డ్), కాంగ్రెస పార్టీ నుంచి మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌లోని 58వ డివిజన్‌లో రమాదేవి, రామగుండం కార్పొరేషన్‌లోని ఒకటో డివిజన్‌లో మాడిపల్లి విజయలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రజలంతా వీరిపై నమ్మకంతో ఇంత మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే బరిలో నుంచున్న మహిళలు ప్రచారాల్లో ఎంతో చురుగ్గా పాల్గొటున్నారు.

# బాలాజీ నాయక్ పిల్లలకు న్యాయం చేయాలి



**మర్రిగూడ, ఫిబ్రవరి 09 :** మర్రిగూడ మండలంలోని వెంకేపల్లి తండాకు చెందిన జటావత్ బాలాజీ నాయక్ (35), రజిత దంపతులు. వీరికి 15 ఏళ్ల లోపు కుమార్తె, కుమారుడు ఉన్నారు. బాలాజీ నాయక్ హైదరాబాద్‌లో కారు డ్రైవింగ్ చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన జటావత్ హాథిరామ్ వరసకు వదిన అయినా రజితతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడు. ఇతను ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. హాథిరామ్ కు ఇంకా వివాహం కాలేదు. గత కొద్ది కాలంగా వీరి మధ్య జరుగుతున్న వివాహేతర సంబంధం బాలాజీ నాయక్ కు తెలిసి మందలించాడు. పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ పెట్టి కూడా హెచ్చరించాడు. వారిద్దరు తీరు మార్చుకోలేదు. ఇంటి వద్ద బాత్రూంలో వారిరువురు ఈ నెల 2న ఏకాంతంగా ఉండడానికి చూసి భర్త తట్టుకోలేకపోయాడు. తీవ్ర మనస్థాపానికి గురైన బాలాజీ నాయక్ తన కుమారుడు చరణ్ తో సెల్ఫీ వీడియో తీస్తూ తన ఆవేదనను వెల్లగక్కాడు. అందులో బతకలేనని పేర్కొన్నాడు. క్షణికావేశంతో ఈ నెల 3న ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. వెంటనే కుమారుడు ఇరుగుపొరుగు వారికి చెప్పడంతో హుటాహుటిన బాలాజీని హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ ఈ నెల 7న మరణించాడు. మృతదేహాన్ని అదే రోజున పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాలాజీ సోదరుడు సాగర్ నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.నిందితులను కఠినంగా శిక్షించాలిపచ్చని సంసారంలో చిచ్చు పెట్టిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు హాథిరామ్ ను, భర్త మందలించినా ఇంతటి ఘాతుకానికి పాల్పడిన రజితను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ బాలాజీ కుటుంబ సభ్యులు, బంధువులు పిల్లలతో కలిసి మర్రిగూడ పోలీస్ స్టేషన్ ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. అభం శుభం తెలియని చిన్నారులకు దిక్కు లేకుండా పోయిందని వారికి న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిని పోలీసులు కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. తమకు న్యాయం చేయడం లేదని, మృతదేహాన్ని కూడా అప్పగించడం లేదని వారు మండిపడ్డారు.పోలీసులు వ్యవహరిస్తున్నారుబాలాజీ నాయక్ మృతికి కారణ మైన నిందితులను పోలీసులు కాపాడే ప్రయత్నం చేస్తున్నారని కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపించారు. ఎస్ఐ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. చనిపోయి రెండు రోజులు కావస్తున్న ఇంతవరకు డెడ్ బాడీ అప్పగించలేదన్నారు. న్యాయం చేయలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులకు ఏ రకమైన కేసులు పెట్టారో, పిల్లల భవిష్యత్‌కు ఏ భరోసా కల్పిస్తారో అర్థం కావడం లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం జరిగే వరకు ఇక్కడ నుండి కదిలేది లేదని ఎస్ఐ వాహనాన్ని అడ్డుకుని తీవ్ర వాగ్వివాదానికి దిగారు. న్యాయం జరిగే వరకు పోలీస్ స్టేషన్ దగ్గరే ఉంటామని వారు పేర్కొన్నారు.

# మరోసారి కాంగ్రెస్‌కు ఓటేస్తే మరింత గోసపడతం



**సూర్యాపేట, ఫిబ్రవరి 09 :** మాయ మాటలు నమ్మి మరోసారి కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మరింత గోస పడుతమని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. దీంతో పట్టణమంతా గులాబీ మయం గా మారింది. తాళ్లగడ్డ నుంచి ప్రారంభమైన రోడ్ షో కోర్టు చౌరస్తా, పూల సెంటర్, పి ఎస్ ఆర్ చౌరస్తా, రాఘవ ప్లాజా, వాణిజ్య భవన్ సెంటర్, శంకర్ విలాస్, గాంధీ విగ్రహం, కొత్త బస్టాండ్ వరకు కొనసాగింది. అక్కడే ఏర్పాటు చేసిన వేదికపై మాజీ మంత్రి ప్రసంగించారు. కేసీఆర్ అన్నట్టుగానే మళ్లీ 2014 కు ముందు రోజులొచ్చినయన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనతో ప్రజలకేం లాభం జరిగిందో అందరూ ఆలోచన చేయాలన్నారు. సీఎం, ఆయన మంత్రి వర్గమంతా దోచుకునే పనిలో పడ్డరని, మంత్రుల మధ్య సఖ్యత లేక ఒకరి బండారం ఒకరు బయట పెట్టుకుంటున్నట్లు తెలిపారు. వాళ్లల్లో పంపకాల పంచాయితే కాదు.. రాసలీలల పంచాయితీలు పెట్టుకోవడం మరీ నీచం. ఐఏఎస్, ఐపీఎస్ స్థాయి అధికారులపై కూడా అబండాలు వేస్తున్నారని, అడ్డు అదుపులేని అరాచకాలతో రాక్షసానందం పొందుతున్నరని దుయ్యబట్టారు.నిధులు వెనక్కి పంపిన దుర్మార్గపు కాంగ్రెస్‌సూర్యాపేటకు మంజూరైనా నిధులు వెనక్కి పంపిన దుర్మారం కాంగ్రెస్ ప్రభుత్వానిదేన్నారు. స్పోర్ట్స్ స్కూల్, స్టేడియం ఆధునీకరణకు రూ.25 కోట్లు, మహిళా పాలిటెక్నిక్ కళాశాల, హాస్టల్ భవనాలకు రూ.25 కోట్లు. భానుపూరి కళా భారతి ఏర్పాటుకు రూ.50 కోట్లు. సీఎం స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ రూ.50 కోట్లు. స్కిల్ డెవలప్‌మెంట్‌కు రూ.25 కోట్లు ఇలా కోట్లాది రూపాయలను వెనక్కి పంపిన పాపం కాంగ్రెస్ ది అన్నారు. ప్రజల పట్ల, అభివృద్ధి పట్ల కాంగ్రెస్ నాయకులకు ఎంత సోయి ఉందో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చన్నారు.అరాచక కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలిమార్పు తెస్తామన్న కాంగ్రెస్ 2014 కు ముందున్న మార్పు మాత్రం తెచ్చిందన్నారు. వాళ్లు పెంచిపోసించేది దోమలు, పందులు, రౌడీయిజమే అన్నారు. 6 గ్యారెంటీలు, 420 హామీలు అమలవుతాయానే నమ్మకం పోయిందన్నారు. అరాచక కాంగ్రెస్ ను నమ్మి అభివృద్ధి చేసే కేసీఆర్‌ను వదులుకున్నరన్నారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మి ఓటేస్తే ఒరిగిందేమి లేదని ప్రజలు తెలుసుకున్నరన్నారు. కాంగ్రెస్ అంటే కరువు, కష్టాలే అని ప్రజలకు అర్థమైందన్నారు. అభివృద్ధి కుంటపడింది, కనీసం చెట్లకు అరాచక కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# ఫిబ్రవరి 24న టీజీఎస్ ఆర్టీసీ జేఏసీ ఛలో సెక్రటేరియట్‌కు పిలుపు



**హైదరాబాద్ :** ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న జాప్యాన్ని నిరసిస్తూ టీజీఎస్ ఆర్టీసీ జేఏసీ ఈనెల 24న ఛలో సెక్రటేరియట్‌కు పిలుపునిచ్చింది.సోమవారం ఎంప్లాయిస్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో జేఏసీ నాయకులు అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జేఏసీ ఛైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ ఛైర్మన్ ఎం.థామస్ రెడ్డి, కన్వీనర్ ఎండి.మౌలానా, కో-కన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్, బి.యాదగిరి హాజరై మాట్లాడారు.ఆర్టీసీ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని సుమారు రెండున్నర సంవత్సరాల నుంచి జేఏసీ ఆధ్వర్యంలో పలు ఉద్యమాల ద్వారా ముఖ్యమంత్రి , మంత్రుల దృష్టికి, యాజమాన్యం దృష్టికి తీసుకు వెళ్లగా హామీల అమలుకు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని, యూనియన్లపై ఆంక్షలను ఎత్తివేస్తామని, 2021 వేతన సవరణ అమలు చేస్తామని, ఆర్టీసీని విస్తరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు.ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి ఏ ఒక్కటీ అమలు చేయకుండా విస్మరించిందని విమర్శించారు. ఆర్టీసీ కార్మికులపై ప్రభుత్వం మహాలక్ష్మి పథకం పెట్టి విపరీతమైన పనిభారాలు మోపిందని, రోజుకు 16 గంటలు బలవంతంగా డ్యూటీలు చేయిస్తూ కార్మికుల నడ్డి విరుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు సి.ఎన్.కృష్ణ, జె.రాఘవులు, ఎన్.బాల్ రెడ్డి, ఎన్.బుద్ధ విశాల్, ఎం.ఎ.మజీద్, డి.రాంచందర్, పాపయ్యగౌడ్, ము త్యాలు, రమేష్ , ప్రచార కార్యదర్శి సాయినాథ్ పాల్గొన్నారు.

# మందుబాబులకు బ్యాడ్ న్యూస్ 2 రోజులు పాటు వైన్స్, బార్లు బంద్!




తెలంగాణ రాష్ట్రంలో మందు బాబులకు ఇదో బ్యాడ్ న్యూస్ అనే చెప్పాలి. ఎందుకంటే రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం సాయంత్రం 5గంటల నుంచి పోలింగ్ తేదీ అనగా ఫిబ్రవరి 11 సాయంత్రం 5గంటల వరకు రాష్ట్రంలోని ఎన్నికలు జరిగే 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల పరిధిలో ఉన్న వైన్‌షాపులు, బార్లు మూతపడనున్నట్టు అధికారులు పేర్కొన్నారు. అలాగే ఎన్నికల ఫలితాల రోజు అనగా ఫిబ్రవరి 13న కూడా మద్యం షాపులు, బార్లు మూతబడనున్నట్టు అధికారులు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్టు అధికారులు తెలిపారు.ఇక రాష్ట్రంలో సోమవారం సాయంత్రంతో మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగియనుండటంతో ఈ ఆంక్షలను అమల్లోకి తీసుకురానున్నట్టు అధికారులు స్పష్టం చేశారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయించినా, షాపులు ఓపెన్ చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ఆయా దుకాణాలు లైసెన్స్‌లు కూడా రద్దు చేస్తామని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. అయితే ఈ ఆంక్షలు కేవలం ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలోనే ఉంటుందని అధికారులు తెలిపారు.

# కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్‌కు తప్పిన ప్రమాదం



**మంచిర్యాల జిల్లా:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్‌కు పెను ప్రమాదం తప్పింది. మంచిర్యాల పట్టణంలోని బస్టాండ్ రోడ్డులో ఎమ్మెల్యే కాన్వాయ్ పైకి ఆర్టీసీ బస్సు ఒక్కసారిగా దూసుకొచ్చింది. గమనించిన ఎమ్మెల్యే డ్రైవర్ అప్రమత్తమై చాకచక్యంగా వ్యవహరించడంతో పెనుప్రమాదం తప్పింది.

# ఖమ్మం జిల్లాలో సాగునీటి కోసం రైతన్నల ధర్నా



**ఖమ్మం జిల్లా:** ఖమ్మం జిల్లాలో సాగునీటి కోసం రైతన్నలు రోడ్డెక్కారు. కొణిజర్ల మండలం గుబ్బగుర్తి వద్ద రహదారిపై రాస్తారోకోకు దిగారు. సాగు నీరు లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని.. వెంటనే సాగునీటిని అందించిన పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు.నాగార్జున సాగర్ నుంచి అధికారులు నీళ్లు విడుదల చేయకపోవడంతో తమ మొక్కజొన్న పంటలు ఎండిపోతున్నాయని ఈ సందర్భంగా రైతన్నలు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై స్థానిక నాయకులను కలిసినా పట్టించుకోవడం లేదన్నారు. దీనికి నిరసనగానే ఏన్కూరు -- పల్లిపాడు రహదారిపై రైతన్నలు ఆందోళనకు దిగారు. రైతుల ఆందోళనతో రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

# ఆడపిల్లకు భరోసా.. సర్పంచ్‌కు గ్రామస్తుల అభినందనలు



**నిజాంపేట, ఫిబ్రవరి 9:** నిజాంపేట మండలంలోని రజకపల్లి సర్పంచ్ వొజ్జ కనకరాజు సరికొత్త ఆలోచన చేసి ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. సర్పంచ్ కనకరాజు కాసింపూర్ గ్రామంలో పుట్టిన ఆడపిల్లకు కిట్టుతోపాటు రూ. 5000ను అందజేశారు. ఆడపిల్లలు అన్ని రంగాల్లో సమానమనే భావనతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు సర్పంచ్ కనకరాజు తెలిపారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న సర్పంచ్ కనకరాజును గ్రామస్తులు అభినందించారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి, ఆశా వర్కర్లు అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ లడ్డూ వ్యవహారం హిందూ ధార్మిక సంఘాల నిరసన




**తిరుపతి, ఫిబ్రవరి 9, :** అలిపిరి గరుడ సర్కిల్ వద్ద హిందూ ధార్మిక సంఘాలు సోమవారం నిరసనకు దిగాయి. వైసీపీ హయాంలో తిరుమలలో చేసిన పాపాలు ఒప్పుకోవాలంటూ నినాదాలు చేశాయి. టెంకాయలు కొట్టి క్షమించు దేవుడా అంటూ వేడుకున్నాయి. శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేసిన హిందూ ద్రోహులను క్షమించకూడదని హెచ్చరించాయి. ఏడుకొండల స్వామి లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేసిన వైసీపీని ప్రజలు స్వచ్ఛందంగా బహిష్కరించాలని పిలుపునిచ్చాయి.స్వామివారి లడ్డూ ప్రసాదం కల్తీ పాపం కాదని.. మహా పాపమని హిందూ ధార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ప్రసాదం కల్తీ చేయడమంటే భక్తుల విశ్వాసంపై దాడి చేసినట్లేనని చెప్పుకొచ్చాయి. కుట్రపూరితంగా కల్తీ చేసిన గత వైసీపీ ప్రభుత్వానికి హిందువులే బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చాయి. తిరుమల క్షేత్రంపై జరిగిన కుట్రలపై విచారణ జరపాలని డిమాండ్ చేశాయి. తిరుమలపై దాడి జరిగితే హిందువులంతా గొంతెత్తాలని, వైసీపీ నేతలు వేంకటేశ్వరస్వామికి, శ్రీవారి భక్తులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశాయి. కల్తీ నెయ్యి వ్యవహారంపై త్వరలోనే రాష్ట్రపతిని కలుస్తామని హిందూ ధార్మిక సంఘాలు స్పష్టం చేశాయి.

# ఏపీ లిక్కర్ స్కాం కేసులో కసిరెడ్డికి రెగ్యులర్ బెయిల్ తిరస్కరణ



**ఢిల్లీ, ఫిబ్రవరి 9, :** సుప్రీం కోర్టులో కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి ఊరట దక్కలేదు. ఏపీ లిక్కర్ కుంభకోణం కేసులో కసిరెడ్డికి రెగ్యులర్ బెయిల్ ఇవ్వడానికి సుప్రీం ధర్మసనం నిరాకరించింది. ఈ కుంభకోణంలో కసిరెడ్డి ఎన్ని కోట్లు అక్రమంగా ఆర్జించారని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ సూటిగా ప్రశ్నించారు. సుమారు రూ.750 కోట్ల కుంభకోణంలో 9 నెలలుగా జైల్లో ఉండటం పెద్ద సమయమేమీ కాదని అన్నారు. ఈ కేసులో ప్రధాన కుట్రదారు కసిరెడ్డి అని తెలుస్తోందని తెలిపారు.రూ.750 కోట్లు డిపాజిట్ చేసిన షెల్ కంపెనీతో కసిరెడ్డి నేరుగా సంబంధాలున్నట్లు సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతానికి కసిరెడ్డికి రెగ్యులర్ బెయిల్ ఇవ్వలేమని స్పష్టం చేశారు. అయితే తమ వాదనలు వినిపించడానికి కొంత సమయం కావాలని ధర్మాసనాన్ని కసిరెడ్డి తరపు న్యాయవాది కోరారు. తదుపరి విచారణను వచ్చే గురువారానికి ధర్మాసనం వాయిదా వేసింది. ఏపీ లిక్కర్ కుంభకోణం కేసులో బెయిల్ కోసం సుప్రీంకోర్టుని కసిరెడ్డి ఆశ్రయించిన విషయం తెలిసిందే. అయితే, కసిరెడ్డికి గతంలో రెగ్యులర్ బెయిల్‌ని ఏపీ హైకోర్టు నిరాకరించింది. ఈ క్రమంలోనే హైకోర్టు తీర్పును సుప్రీంలో కసిరెడ్డి సవాలు చేశాడు. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. కసిరెడ్డి బెయిల్‌ను వ్యతిరేకిస్తూ ఏపీ ప్రభుత్వం తరపున సిద్ధార్థలూథ్రా వాదించారు.

# శ్రీకాళహస్తిలో ఫేక్ పూజల ప్రచారం ఆలయ అధికారుల అలర్ట్



**తిరుపతి, ఫిబ్రవరి 9:** శ్రీకాళహస్తి ఆలయంలో మహాశివరాత్రి రోజున రాహు కేతు పూజలు నిర్వహిస్తామంటూ ప్రచారం చేసిన దేవధాం యాప్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విషయాన్ని ఆలయ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. శ్రీకాళహస్తి ఆలయంలో మహాశివరాత్రి రోజు రాహు కేతు పూజలు నిర్వహిస్తామని ఇన్‌స్టాగ్రామ్‌లో దేవధాం యాప్ పేరుతో కొందరు ప్రచారం నిర్వహించారు. యాప్ ద్వారా బుక్ చేసుకుంటే ఆలయం ముందు నుంచి వీడియో చిత్రీకరణ చేయిస్తామని చెప్పారు. అయితే, శ్రీకాళహస్తి దేవస్థానం మహాశివరత్రి రోజు రాహు కేతు పూజల్ని రద్దు చేసిన విషయం తెలిసిందే.శ్రీకాళహస్తి ఆలయంలో రాహు కేతు పూజలు నిర్వహించే పద్ధతికి భిన్నంగా దేవధాం యాప్ చార్జీలు ప్రకటించింది. ఆలయంలో పూజలో పాల్గొనే వారికి ఎక్కడ పూజ చేసుకుంటారో అనేదాన్ని బట్టి చార్జీలు నిర్ణయిస్తారు. కానీ, ఈ యాప్‌లో మాత్రం ఎంత మంది పాల్గొంటే అంత ఎక్కువ అమౌంట్ వసూలు చేస్తామని ప్రకటించారు. అంతేకాకుండా, పూజ తర్వాత ప్రసాదాలు ఇచ్చే సంప్రదాయం ఆలయంలో లేకపోయినా.. దేవధాం యాప్.. ప్రసాదాన్ని కొరియర్ చేస్తామని ప్రకటించింది. ఈ ప్రచారాన్ని గుర్తించిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ప్రతినిధులు.. వీడియోలు, యాప్‌లోని వివరాలను సేకరించి.. శ్రీకాళహస్తి ఆలయ అధికారుల దృష్టికి తీసుకెళ్లి వివరణ కోరారు.వివరాలు తీసుకున్న ఆలయ అధికారులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో దేవధాం యాప్‌పై శ్రీకాళహస్తి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. భక్తులు ఇలాంటి యాప్‌లకు దూరంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# ఏపీఎస్ ఆర్టీసీ పనితీరుపై సీఎం చంద్రబాబు ప్రత్యేక ప్రశంసలు.



**అమరావతి, ఫిబ్రవరి 9:** సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రులు, కార్యదర్శుల సమీక్షా సమావేశంలో స్త్రీ శక్తి పథకం విజయవంతమైన అమలుపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను సీఎం ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో ఏపీఎస్ ఆర్టీసీ పనితీరుపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రశంసలు కురిపించారు. ఈ ప్రశంసలపై సంతోషం వ్యక్తం చేసిన మంత్రి మండిపల్లి.. తమకు బాధ్యత మరింత పెరిగిందన్నారు.స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటివరకు 4 కోట్ల మంది మహిళా ప్రయాణికులకు ఉచిత బస్సు ప్రయాణ సేవలను ఏపీఎస్ ఆర్టీసీ విజయవంతంగా అందించిందని తెలిపారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. స్త్రీ శక్తి పథకాన్ని కేవలం బరువుగా కాకుండా బాధ్యతగా స్వీకరించి సేవలు అందిస్తామని తెలిపారు. భవిష్యత్తులో మెరుగైన సేవలను మహిళలకు అందిస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

# కుక్కల గురించి మాట్లాడతారు, పిల్లల గురించి మాట్లాడరా

**అమరావతి, ఫిబ్రవరి 9:**తెలుగు రాష్ట్రాల్లో కొద్దిరోజులుగా వీధి కుక్కల సంరక్షణ అంశం హాట్‌టాపిక్ అయ్యింది. కొందరు సెలబ్రిటీలు వీధి కుక్కల్ని సంర క్షించాలని బాధ్యత ఉందని కామెంట్స్ చేస్తుంటే.. మరికొందరు మాత్రం వీధి కుక్కలు మనుషుల, పిల్లలపై దాడి చేస్తుంటే వాటిని ఎలా సంరక్షిస్తారని ప్రశ్నిస్తున్నారు. శునకాల గురించి డిబేట్ జరు గుతున్న వేళ వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి ఆరె శ్యామల ట్వీట్ హాట్‌టాపిక్ అయ్యింది. కుక్కల సంరక్షణ గురించి మాట్లాడే సెలబ్రిటీలు.. గిరిజన బిడ్డల గురించి ఎందుకు మాట్లాడం లేదు అంటూ ట్వీట్ చేశారు.'కుక్కల సంరక్షణపై మాట్లాడడానికి మనకు ఎందరో సెలబ్రిటీలు ఉన్నారు.. కానీ గిరిజన బిడ్డల గురించి మాట్లాడడానికి ఎవరూ లేకపోవడం దౌర్భాగ్యం!. గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉడకని ఇడ్లీ , నిల్వ చట్నీ.. 89 మంది విద్యార్థులకు తీవ్ర అస్వస్థత. రంపచోడవరం ఏరియా ఆస్పత్రిలో 70 మందికి చికిత్స.. ఒకే మంచంపై నలుగురె దుగురికి సెలైన్లు. ఆశ్రమ పాఠశాలల్లో మరణమృదంగం మోగు తున్నా.. తీరు మారని బాబు సర్కారు.. గిరిజన విద్యార్థుల ఆరోగ్యాలతో చెలగాటం. కూటమి అధికారం చేపట్టాక ఏపీలో ఇప్పటివరకు సరైన ఆహారం , మంచినీరు , వైద్యం లేక.. 50 మంది వరకు మరణించారు.. వందలమంది అనారోగ్యం బారిన పడ్డారు. దీనిపై ఏ మీడియాలోనూ చర్చలు జరగవు.. ఏ మేధావులూ మాట్లాడరు. కుక్కల సంరక్షణపై మాట్లాడడానికి మనకు ఎందరో సెలబ్రిటీలు




ఉన్నారు.. కానీ గిరిజన బిడ్డల గురించి మాట్లాడడానికి ఎవరూ లేకపోవడం దౌర్భాగ్యం' అంటూ ట్వీట్ చేశారు.వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిది ఆరె శ్యామల ట్వీట్ పరోక్షంగా.. సినీ నటి, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాజీ సతీమణి రేణూదేశాయ్ కుక్కల సంరక్షణ గురించి ఇటీవల చేసిన వ్యాఖ్యల్ని పరోక్షంగా ప్రస్తావించారా అనే చర్చ జరుగుతోంది. కుక్కల్ని సంరక్షించాలని బలంగా వాయిస్ వినిపిస్తున్న వాళ్లు గిరిజన పిల్లలు, వారి సమస్యల గురించి ఎందుకు మాట్లాడటం లేదని శ్యామల ప్రశ్నిస్తున్నారు. ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో వీధి కుక్కల్ని చంపడంపై రేణూ దేశాయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు వీధి కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని కోరారు. తాను ఎప్పుడూ వ్యక్తిగత హక్కుల కోసం పోరాటం చేయలేదన.. కానీ కుక్కల విషయంలో మాత్రం తన పోరాటం ఆగదు అన్నారు. ఎక్కడో ఒకటి, రెండు చోట్ల జరిగిన ఘటనలతో కుక్కల్ని చంపాలనడం సరికాదన్నారు.పోలవరం జిల్లా దేవరపల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఇడ్లీలు తిన్న విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. కడుపునొప్పి, వాంతులతో ఇబ్బంది పడ్డారు.. వెంటనే మొత్తం 89మందిని ఆస్పత్రికి తరలించారు. వారిలో కొందరు కోలుకోవడంతో తిరిగి స్కూల్‌కు పంపించారు.. మిగిలినవారు ఆస్పత్రిలో ఉన్నారు. అయితే విద్యార్థులు అస్వస్థతకు గురికావడానికి ఇడ్లీ రవ్వ, శనగపిండి కారణమి తేల్చారు.. గడువు ముగిసిన వాటితో ఫుడ్ తయారు చేయడమే కారణం అంటున్నారు. ఈ వ్యవహారంలో స్కూల్ వార్డెన్, వంటమనిషిని గిరిజన సంక్షేమ శాఖ అధికారులు సస్పెండ్ చేశారు.. విచారణ జరుగుతోంది. మరోవైపు దేవరపల్లి స్కూల్‌లో విద్యార్థులు అస్వస్థకు గురైన ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు.. అధికారులతో సమీక్ష చేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించి.. తనకు నివేదించాలని ఆదేశించారు. అధికారులు పరిస్థితిని సీఎంకు వివరించారు. ఆరె శ్యామల కూడా ఈ ఘటనను ప్రస్తావిస్తూ ఈ ట్వీట్ చేశారు.

# సీఎం అధ్యక్షతన కీలక సమీక్షా సమావేశం ఫలితాలే ముఖ్యమన్న డిప్యూటీ సీఎం


**అమరావతి, ఫిబ్రవరి 9:** సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులతో కీలక సమీక్షా సమావేశం సోమవారం ప్రారంభమైంది. సీఎస్ కె.విజయానంద్ స్వాగతోపన్యాసం చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. పల్లె పండగ కార్యక్రమం కింద గత ఏడాది రూ.2,500 కోట్లు మంజూరు చేస్తే, ఇప్పుడు 2.0 కింద రూ.5,700 కోట్లు, అడివితల్లి బాటకు రూ.1,005 కోట్లు, సాస్కికి రూ.2,123 కోట్లు.. మొత్తం రూ.11,328 కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు.జలజీవన్ మిషన్ కింద కేంద్ర, రాష్ట్ర షేర్లతో పనులు జరుగుతున్నాయని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇప్పటికే రూ.10 వేల కోట్ల పనులు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. ఉన్న తక్కువ వనరులను ఉపయోగించుకొని ఎక్కువ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రధాని సహాయ సహకారాలు, ముఖ్యమంత్రి అనుభవం ఎంతో ఉపయోగపడుతుందని వెల్లడించారు. ప్రతి రూపాయి క్షేత్రస్థాయిలో కనిపించాలని... ప్రాజెక్టులు పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ఉదాసీనత ఉంటుందన్నారు డిప్యూటీ సీఎం. ముఖ్యమంత్రి ఇచ్చిన టార్గెట్‌లు రీచ్ కావలంటే



చాలా వరకూ ఎక్స్యూజెస్ కనిపిస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి, తాను అకౌంటబిలిటీ ఫిక్స్ చేసుకుంటున్నామని.. అందుకే క్షేత్ర స్థాయిలో ఫలితాలు రావాలని కోరుతున్నామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.చర్చించే అంశాలివే.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో జీఎస్డీపీ వృద్ధి రేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల సాధన కోసం పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖల పురోగతిపై సమీక్షించనున్నారు. 2026-27లో కేంద్ర ప్రాయోజిత పథకాల కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నారు సీఎం. రియల్ టైమ్ గవర్నెన్స్‌లో భాగంగా అవేర్ సిస్టమ్, పాలనలో ఏఐ టూల్స్, ఇతర సాంకేతికతల వినియోగంపై సమావేశంలో చర్చ జరగనుంది. అలాగే నైపుణ్యాభివృద్ధి, వన్ ఫ్యామిలీ - వన్ ఎంట్రప్రెన్యూర్ విధానం అమలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, రాష్ట్రంలో శాంతిభద్రతల అంశాలపై సీఎం సమీక్ష చేపట్టనున్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వర్చువల్‌గా పాల్గొన్నారు.

# లవ్ జిహాద్ టైపులో లడ్డూ జిహాద్ జరిగిందేమో శ్రీనివాసానంద సరస్వతి సంచలన వ్యాఖ్యలు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 9, :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ సాధు పరిషత్ అధ్యక్షుడు స్వామి శ్రీనివాసానంద సరస్వతి సంచలన వ్యాఖ్యలు చేశారు. లవ్ జిహాదీ టైపులో లడ్డూ జిహాద్ జరిగిందేమోననే అనుమానం తమకు ఉందన్నారు. వైసీపీ హయాంలో లడ్డూని కల్తీ చేశారని ధ్వజమెత్తారు. ఇంతవరకు ఎప్పుడూ లడ్డూ వివాదం లేదని, జగన్ హయాంలో తిరుపతి లడ్డూ నాణ్యత లేదని.. ఇది అన్యమతస్తుల కుట్ర అని ధ్వజమెత్తారు. తిరుమల లడ్డూను హిందువులు పరమ పవిత్రంగా భావిస్తారని...ఈ విషయంలో తాము చాలా బాధపడుతున్నామని తెలిపారు. జగన్ పాలనలో తిరుపతి లడ్డూపై చర్చ జరిగిందని ప్రస్తావించారు. లడ్డూ కల్తీ జరిగిందని కూటమి నాయకులు మాట్లాడినప్పుడు తాము పట్టించుకోలేదని అన్నారు. తిరుపతి లడ్డూ కల్తీ జరిగిందని సీబీఐ రిపోర్ట్ ఇచ్చిందని తెలిపారు. సోమవారం విశాఖపట్నంలో శ్రీనివాసానంద సరస్వతి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.సిట్ రిపోర్టుతో భయాందోళన.సిట్ రిపోర్టుతో తాము భయాందోళనకు గురయ్యామని, సిట్



నివేదికతో హిందువులు ఆందోళన చెందుతున్నారని శ్రీనివాసానంద సరస్వతి అన్నారు. రూ.20 కోట్ల లడ్డూలు కల్తీ అయ్యాయని సీబీఐ తేల్చిందని చెప్పుకొచ్చారు. పవిత్రమైన లడ్డూలో ఫుడ్ మాఫియా జరిగిందని ఆరోపించారు. రసాయనాలు కలిసిన లడ్డూ తిని భక్తులు అనారోగ్యాలు పాలయ్యే అవకాశం ఉందని అన్నారు. లడ్డూ కల్తీపై సీబీఐ రిపోర్ట్ ఆధా రంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తప్పు చేసినవారు వేంకటేశ్వరస్వామి శిక్ష నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. రెండు కొండలు అన్న రాజశేఖర్ రెడ్డికి ఎంత శిక్ష పడిందో అందరూ చూశారని ప్రస్తావించారు. దయచేసి లడ్డూ వ్యవహారాన్ని రాజకీయం చేయొద్దని సూచించారు. సిట్ రిపోర్ట్ ఆధారంగా తక్షణమే ప్రభుత్వం బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. లడ్డూ కల్తీపై అప్పటి పాలకవర్గం నైతిక బాధ్యత వహించాలని, హిందూ సమాజానికి వెంటనే జగన్ అండ్ కో క్షమపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సిట్ రిపోర్టుపై నమ్మకం లేదని వైసీపీ నేతలు అనడం విడ్డూరంగా ఉందని స్వామి శ్రీనివాసానంద సరస్వతి ఎద్దేవా చేశారు.

# మాజీ మంత్రి అంబటికి మరో షాక్ ఒక దాని వెంట మరొకటి

**అమరావతి, ఫిబ్రవరి 9:**మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత అంబటి రాంబా బుకు మరో షాక్ తగిలింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యల కేసులో అంబటి రాంబాబు ను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. కోర్టు ఎదుట హాజరుపర్చగా.. కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో అంబటి రాంబాబును రాజమహేంద్రవరం జైలుకు తరలించారు. అంబటి రాంబాబు ప్రస్తుతం రాజమండ్రి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. అయితే తాజాగా మరో కేసులో అంబటి రాంబాబుకు కోర్టు రిమాండ్ విధించింది. మెడికల్ కాలేజీలను పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంపై వైసీపీ విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తూ గతంలో ఆ పార్టీ పలు నిరసనలు కూడా చేసింది.ఈ క్రమంలోనే మాజీ మంత్రి అంబటి రాంబాబు నేతృత్వంలోనూ నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. 2025 నవంబర్ 12వ తేదీ అంబటి రాంబాబు నేతృత్వంలో ఆందోళన



నిర్వహించారు. అయితే ఆందోళన సందర్భంగా అంబటి రాంబాబు పోలీసులతో దురుసుగా ప్రవర్తించారనే ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోప ణలపై గుంటూరులోని పట్టాభిపురం పోలీసులు అంబటి రాంబా బు మీద కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణ కోసం అంబ టి రాంబాబును రాజమహేంద్రవరం నుంచి పీటీ వారెంట్‌పై గుం టూరు కోర్టుకు తరలించారు. గుంటూరులోని స్పెషల్ జ్యుడీషి యల్ కోర్టులో హాజరుపరిచారు. కేసు విచారించిన న్యాయమూర్తి అంబటి రాంబాబుకు 14 రోజుల రిమాండ్ విధించారు. మరోవైపు అంబటి రాంబాబు కస్టడీ పిటిషన్ మీద న్యాయస్థానంలో విచారణ జరగనుంది. అనంతరం రాజమండ్రి జైలుకు అంబటి రాంబాబును తరలించే అవకాశాలు ఉన్నాయి. చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ అంబటి రాంబాబుపై ఇటీవల తెలుగు దేశం శ్రేణులు భగ్గుమన్నాయి. గుంటూరులోని ఆయన నివాసం వద్ద ఆందోళన నిర్వహించాయి. ఈ క్రమంలోనే గుంటూరులోని అంబటి రాంబాబు ఇంటిపైనా, ఆయన వాహనాలపైనా దాడి జరిగింది. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ ఘటనపైనా గుంటూరు పోలీసులు కేసు నమోదు చేశారు.

# వివాహితపై అత్యాచార యత్నం బయటకుచెబితే చంపుతానంటూ బెదిరింపులు

**ఎన్టీఆర్ జిల్లా, ఫిబ్రవరి 9:** ఎన్టీఆర్ జిల్లాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. తిరువూరు రూరల్ మండలంలోని ఎరుకోపాడు గ్రామంలో ఓ వివాహితపై అదే గ్రామానికి చెందిన సురగం శ్రీనివాసరావు అనే వ్యక్తి అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. ఈ విషయం బయటకు చెబితే.. తనతో సహా భర్త, పిల్లలను చంపేస్తానని నిందితుడు బెదిరించాడని బాధితురాలు వాపోయారు. ఈ ఘటనపై.. భర్త ఎరువ బ్రహ్మం, గ్రామపెద్దల సహకారంతో గత బుధవారం తిరువూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారామె.అయితే.. ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు



తమకు సరైన న్యాయం జరగలేదని బాధితురాలు ఆవేదన చెందారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని, తమకు తగిన న్యాయం చేయాలని భర్త డిమాండ్ చేశారు. తిరువూరు పోలీసులు చిన్నపాటి సెక్షన్లు మాత్రమే పెట్టి.. కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై త్వరితగతిన దర్యాప్తు జరిపి, నిందితుడిని అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, బాధితులు డిమాండ్ చేశారు.


TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# పార్టీ''కి వెళ్తున్నారా? – ఈ జాగ్రత్తలు తీసుకోండి!



పార్టీలకు లేదా ఫ్రెండ్స్?తో బయటకు వెళ్లాడానికి ప్లాన్ చేసుకునే ఉంటారు చాలామంది. ఈ క్రమంలో ఏ దుస్తులు వేసుకోవాలి, ఎక్కడ నిర్వహించుకోవాలో కూడా నిర్ణయించేసుకొని ఉంటారు. అయితే, ఫ్రెండ్స్?తో జాలీగా అలా బయటికి వెళ్లాలనుకుంటే మాత్రం ఈ జాగ్రత్తలు తీసుకోవడమూ తప్పనిసరి మరి!ఫలానా చోట అందరం కలుసుకుందాం, క్యాబ్‌లో వెళదాం, డ్రెస్ కోడ్ ఇది, ఇలా బయటకు వెళ్లేముందు ప్లాన్ వేసుకుంటారు కదా! అలాగే, ఏ టైంకి తిరుగు ప్రయాణం మొదలుపెట్టాలి, ఎలా రావాలన్నది ముందే నిర్ణయం తీసుకోండి. దాని ప్రకారం క్యాబ్ లేదా డ్రైవర్?ను ఏర్పాటు చేసుకుంటే చివరి నిమిషంలో ఎలాంటి ఇబ్బంది ఉండదు. అంతేకాకుండా, మీ ప్రణాళిక మొత్తం వెళ్లే ప్లేస్, ఫ్రెండ్స్ పేర్లతో సహా కుటుంబ సభ్యులకు లేదా ఎప్పుడూ మీకు అందుబాటులో ఉండే స్నేహితులు, బంధువులకు తెలియజేయండి. వీలైతే, మీరు లొకేషన్ షేర్ చేస్తే మరీ మంచిది. ఒక్కోసారి వేడుకలు ముగిశాక ఫ్రెండ్స్ తమ ఇంటికో లేదా మరో ప్రాంతానికో వెళదాం అన్నారనుకోండి. ఆ విషయాన్ని మీ ఇంట్లో వాళ్లకి ముందుగానే తెలియజేయండి. లేకుంటే, వారు అనవసరంగా కంగారు పడతారు.పిల్లలు సరిగా నిద్రపోవడం లేదా? – ఇది చిన్న సమస్య కాదంటున్న నిపుణులు!ఇవి చూసుకోండి : మొబైల్ ఫోన్ ఛార్జింగ్ ఫుల్‌గా ఉండేలా చూసుకోవాలి. ఎందుకంటే, అత్యవసరమై ఎవరికైనా కాల్ చేయాలన్నా, డబ్బు చెల్లింపు, మ్యాప్, రైడ్ బుకింగ్ లాంటి వాటికి ఫోన్ ముఖ్యం. కాబట్టి, మొబైల్ ఛార్జింగ్ పెట్టడం మర్చిపోవద్దు. అలాగే, పవర్ బ్యాంక్, పెప్పర్ స్ప్రేలనీ వెంట తీసుకెళ్తే మరింత మంచిది. ఇంకా, అత్యవసర నంబర్లను సేవ్ చేసుకోండి. త్వరగా స్పందించేవాళ్ల నంబర్లు స్పీడ్ డయల్‌లో పెట్టుకోవడం మేలు. మొబైల్ ఫోన్?లో సేఫ్టీ యాప్‌లనూ వేసుకుంటే మేలు. అలాగే, ఐడీ కార్డుతో పాటు కొంత డబ్బునీ దగ్గర పనికొస్తాయి.గమనించుకోండి : న్యూ ఇయర్ సంబరాల్లో పడి చుట్టూ వాతావరణాన్ని మర్చిపోవద్దు. ఈవెంట్ పార్టీలు అంటేనే మ్యూజిక్, డ్యాన్స్?లతో గుంపులుగా జనం చేరుతారు. ఆ గుంపులకు దూరంగా ఉండటం మేలు. ఇలాంటి సందర్భంలో అమ్మాయిలతో అసభ్యంగా ప్రవర్తించడం లాంటివి జరుగుతుంటాయి. అందుకే ఒక్కరే వెళ్లడం, ఒంటరిగా ఉండటం లాంటివి చేయవద్దు. మీ ఫ్రెండ్స్?తో బృందంగా వెళ్లండి. పార్టీలో టాయ్‌లెట్, ఆహారం ఇలా ఏ అవసరమైనా కలిసే వెళితే ఒకరికొకరు తోడుగా ఉంటారు.కొత్త పరిచయాలు : ఇలాంటి చోట్ల కొత్త పరిచయాలు సహజమే. వారితో మీ వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దు. ఎక్కడికైనా ఆహ్వానించినా సున్నితంగా తిరస్కరించండి. వాళ్ల వల్ల మీకు భయం, అసౌకర్యంగా తోస్తే వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోండి.తినొద్దు, తాగొద్దు : ఎలాగో, బయటకు వెళ్లాం కదా అని దొరికిందల్లా పొట్టలో వేయకండి. తెలియని వాళ్లు ఇచ్చే ఆహారం, డ్రింక్‌లను అసలే తీసుకోవద్దు. అలాగే, తాగుతున్న డ్రింక్‌ను పక్కకు పెట్టి వెళితే, తిరిగి తాగొద్దు. అందులో ఏదైనా కలిపే ఆస్కారం ఉంది. వీలైతే చేతిలోనే పట్టుకొని ఉండండి. లేకుంటే పూర్తిగా పక్కన పెట్టేయండి.
చివరగా : వేడుకలు ముగిశాక త్వరగా ఇంటికి చేరాలన్న తొందరలో తెలియని వాళ్ల వాహనాలు ఎక్కొద్దు. రైడ్ బుకింగ్ నంబరు తప్పక సరిచూసుకోండి. ఒకవేళ డ్రైవర్ల ప్రవర్తన ఏ మాత్రం తేడాగా ఉన్నా రైడ్ క్యాన్సిల్ చేయండి. విమెన్ సేఫ్టీ నంబర్లు దగ్గర ఉంచుకోండి. క్యాబ్‌లో ఇంటికి ఒంటరిగా చేరుతోంటే వాహనం నంబరు కుటుంబ సభ్యులతో పంచుకోవడంతో పాటు లైవ్ లొకేషన్‌నీ షేర్ చేస్తే, మీరెక్కడ ఉన్నారన్న సమాచారం వాళ్లకి తెలుస్తుంది. ఏదైనా ఇబ్బందిగా ఉంటే వెంటనే సాయం కోరగలుగుతారు. అంతేకాదు, ఎంత షార్ట్‌కట్ అయినా సరే జన సంచారం లేని, చీకటి రోడ్లలో నడుచుకుంటూ వెళ్లొద్దు.


# పార్వతీదేవి స్వయంగా ప్రతిష్ఠించిన శివలింగం– ఎక్కడ ఉందో తెలుసా?






దక్షిణ భారతంలో తమిళనాడు అతి ప్రాచీన ఆలయాలకు నెలవుగా పేరు గాంచింది. ఎంతో ఘన చరిత్ర కలిగిన అనేక ఆలయాలు ఇక్కడ మనకు దర్శనమిస్తాయి. విశాలమైన ఈ ఆలయ గోపురాలు, ఆలయ నిర్మాణ కౌశలాన్ని దర్శించడానికి దేశ విదేశాల నుంచి కూడా యాత్రికులు తరలి వస్తుంటారు. ఈ కథనంలో దక్షిణ భారతదేశ అతిపెద్ద శివాలయాలలో ఒకటిగా భాసిలుతున్న మయూర నాథ దేవాలయం గురించి తెలుసుకుందాం.మాయవరంపరమేశ్వరుడు లింగ రూపంలో వెలసిన ఆలయాలు అనేకం ఉన్నాయి. అందులో అతి పెద్ద శివాలయాలలో మయూర నాథ ఆలయం కూడా ఒకటిగా చెబుతారు. ఈ ఆలయంలో చెప్పుకోదగ్గ విశేషమేమిటంటే, పార్వతీదేవి మయూర రూపంలో అంటే నెమలి రూపంలో పరమేశ్వరుని స్వయంగా ప్రతిష్ఠించిన దేవాలయం ఇది. అసలు పార్వతీదేవి ఈ శివలింగాన్ని ఎందుకు ప్రతిష్ఠించింది?ఈ ఆలయం ఎక్కడ ఉంది అనే విశేషాలు ఇప్పుడు చూద్దాం.మయూర నాథ దేవాలయం ఎక్కడుంది?తమిళనాడులోని, నాగపట్నం జిల్లాలోని మైలాడుతురై అని పిలవబడే మాయవరంలో మయూర నాథ దేవాలయం వుంది. ప్రస్తుతమున్న మైలాడుతురైనే గతంలో మాయవరం అని పిలిచేవారు. ఇది చాలా పురాతనమైన శివాలయంగా ఖ్యాతి చెందింది. తొమ్మిది అంతస్థులలో నిర్మించిన రాజగోపురం ఉన్న ఈ ఆలయం దక్షిణ భారతదేశంలో అతి పెద్ద శివాలయాలలో ఒకటి. ఈ ఆలయ స్థల పురాణం గురించి తెలుసుకుందాం.స్థలపురాణం :ఆలయ స్థల పురాణం ప్రకారం దక్షప్రజాపతి చేస్తున్న నిరీశ్వర యాగానికి, పరమశివుడు వారిస్తున్నా వినకుండా వచ్చిన పార్వతీదేవి అవమానాలకు గురవుతుంది. ఈ సందర్భంగా యజ్ఞంలో జరుగుతున్న గందరగోళానికి భయపడి అక్కడే ఉన్నటువంటి ఓ చిన్న నెమలి పిల్ల యజ్ఞగుండం అగ్నికి భయపడి పార్వతీదేవి ఒడిలో దాక్కుంది. అదే సమయానికి శివనింద భరించలేక పార్వతీదేవి యోగాగ్నిలో తనను తాను దహించుకునేసరికి, ఒడిలో ఉన్న నెమలి పిల్ల కూడా ఆ యోగాగ్నిలో ఆహుతైపోతుంది. పార్వతి దేవి అలా నెమలితో సహా అగ్నికి ఆహుతి కావడంతో, జరిగిన పాపాన్ని ప్రక్షాళన చేసుకోడానికి మరుసటి జన్మలోనెమలి రూపంలో జన్మిస్తుంది.మయూరనాథ పురం పేరు ఇలా వచ్చిందిఅలా నెమలి రూపంలో జన్మించిన పార్వతీదేవి మయూరనాథ పురంలో శివలింగాన్ని ప్రతిష్ఠించి, శివుణ్ణి భక్తిశ్రద్ధలతో ప్రార్ధించి ఆయనలో లీనమైనట్లు ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. పార్వతీదేవి మయూర రూపంలో స్వయంగా సృష్టించిన దేవాలయం కాబట్టి, ఈ ఆలయానికి మయూరనాథ దేవాలయం అని పేరు స్థిరపడింది. ఈ మయూర నాథుడే శివుడు. పార్వతీదేవిని ఇక్కడ అభయాంబిక, అభయ ప్రదాంబిక అనే పేర్లతో భక్తులు పిలుస్తుంటారు.పార్వతీదేవి తపస్సు చేసిన ప్రదేశం
మయూర నాథ ఆలయ ప్రాంగణంలో ఓ మర్రి చెట్టు ఉంది. ఈ మర్రి చెట్టు కిందే పార్వతీదేవి మయూర రూపంలో తపస్సు చేసినట్లు ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.దక్షిణ త్రివేణి సంగమంమయూర నాథ ఆలయానికి సమీపంలో కావేరీ నది ప్రవహిస్తోంది. ఈ నదీ పాయను వృషభ తీర్థం అని పిలుస్తారు. ఇక్కడి కావేరీ నదిలో, ప్రతి పౌర్ణమి రోజున పవిత్ర గంగ యమునా నదులు తమతమ అంశలతో ఇక్కడికి వచ్చి, తమ పవిత్ర జలాల్ని ఈ కావేరి నదిలో జారవిడుస్తాయట. అందువలనే ఈ ప్రాంతాన్ని దక్షిణ త్రివేణి సంగమమని భక్తులు భావిస్తారు.
ఆలయ చరిత్రమాయవరం పట్టణం చిదంబరం నుంచి 46 కిలోమీటర్ల దూరంలో ఉంది. పురాతన శివాలయ శాసనాల ప్రకారం క్రీ.శ 9 వ శతాబ్దంలో చోళులు కాలంలో నిర్మించినట్లుగా చెబుతారు. చోళరాజుల వాస్తు నైపుణ్యం, అద్భుతమైన చెక్కడాలు, అపురూపమైన శిల్పాలు ఎంతోగాను ఆకట్టుకుంటాయి. తమిళనాడులోని అత్యంత మహిమాన్వితమైన పుణ్యక్షేత్రాలలో ఒకటిగా ఈ క్షేత్రం విరాజిల్లుతోంది. పూజోత్సవాలుమహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఇక్కడ విశేషమైన ఉత్సవాలు జరుగుతాయి. అలాగే కార్తిక మాసం నెల రోజులు మయూర నాథ ఆలయం భక్తులతో సందడిగా ఉంటుంది.రానున్న మహా శివరాత్రి సందర్భంగా మనం కూడా మయూర నాథ ఆలయాన్ని దర్శిద్దాం. పరమేశ్వరుని అనుగ్రహాన్ని పొందుదాం.ఓం నమః శివాయ!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గ్రహించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# విటమిన్ 'సి'తో అందంగా ఉంటారట! - సౌందర్య లేపనాల కన్నా ఇదే మేలంటున్న నిపుణులు!!



: యవ్వనంగా కనిపించాలని, అందంగా మెరిసిపోవాలని మగువలు ఆరాటపడుతుంటారు?. అందంగా కనిపించాలని ప్రతి రోజు ఏదో ఒక రూపంలో సౌందర్య ఉత్పత్తులు వినియోగిస్తుంటారు. కొందరు ఇంట్లో లభించే పదార్థాలను వాడితే, మరికొందరు బ్యూటీ పార్లర్లకు వెళుతుంటారు. అయితే, పార్లర్?కు వెళ్లే పని లేకుండా సహజంగానే అందాన్ని పెంపొందించుకోవాలంటే విటమిన్ సి అధికంగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలంటున్నారు పరిశోధకులు. తద్వారా ఆరోగ్యపరంగనే కాదు, సౌందర్యపరంగా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!శరీరానికి సహజసిద్ధ రక్షణ కవచం చర్మం. రోజూ వాతావరణ కాలుష్యం, ఎండ, గాలి కారణంగా ఈ కవచం దెబ్బ తింటుంటుంది. దాని పరిరక్షణలో కొలాజెన్ కీలకం. ఇది చర్మానికి సాగే గుణాన్ని, దృఢత్వాన్ని, తేమను కాపాడుకునే లక్షణాన్ని అందిస్తుంది. ముడతలు పడటం వంటి వాటిని తగ్గిస్తుంది. చర్మ సహజసిద్ధ పునరుజ్జీవన సామర్థ్యాన్ని ఇనుమడింపచేస్తుంది. తీవ్ర సూర్యకాంతి వల్ల కలిగే నష్టాన్ని తగ్గిస్తుంది.చలికాలంలో సన్‌స్క్రీన్ మానేస్తున్నారా? – నిపుణుల కీలక సూచనలివే!విటమిన్ సి : చర్మ ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో సి విటమిన్ పాత్ర కీలకం, అందువల్ల సౌందర్య లేపనాల్లో దీన్ని విరివిగా వాడుతుంటారు. అయితే, దీన్ని స్కిన్ కేర్ ఉత్పత్తుల ద్వారా పొందడం కన్నా, ఆహారం ద్వారా తీసుకుంటే మెరుగైన ఫలితాన్ని పొందొచ్చంటున్నారు నిపుణులు. దీంతో అది రక్త ప్రవాహంలో కలిసి, చర్మంలోని ప్రతి పొరనూ చేరుతుందని చెబుతున్నారు. దీనివల్ల చర్మంలో కొలాజన్ వృద్ధి చెంది, నిగారింపు పెరుగుతుందని పేర్కొంటున్నారు. చర్మం పలుచబడే సమస్య తగ్గుతుందన్నారు. విటమిన్ సి మన చర్మంలో వర్ణద్రవ్యం ఉత్పత్తిని నిరోధించడం ద్వారా నల్ల మచ్చల రూపాన్ని తగ్గిస్తుందనిఅధ్యయనం పేర్కొంది.'సి'లోనే ఉంది : కొలాజన్ ఉత్పత్తికి విటమిన్ సి చాలా అవసరం. ఇది ప్రొలిల్ హైడ్రాక్సిలేజ్, లైజిల్ హైడ్రాక్సిలేజ్ అనే ఎంజైమ్?లను బలమైన కొలాజన్ ఆకృతులను ఏర్పరిచేలా వీలు కల్పిస్తుంది. అందువల్లే చర్మపరిరక్షణ ఉత్పత్తుల్లో దీన్ని జోడిస్తుంటారు. అయితే, ఇది నీటిలో సులువుగా కరిగిపోతుంటుంది. అంతేకాదు, చర్మం వెలుపలి పొర ద్వారా అంత సులువుగా లోపలికి చొచ్చుకెళ్లలేదు. ఈ క్రమంలో న్యూజిలాండ్?లోని ఒటాగో విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు చర్మం–సి విటమిన్ తీరుతెన్నులపై పరిశోధన చేశారు. ఇందులో భాగంగా 24 మంది ఆరోగ్యవంతులను పరిశీలించారు. వారికి విటమిన్ సి పుష్కలంగా ఉండే ఒకరకంగా కివీ పండును రోజుకు రెండు చొప్పున ఇచ్చారు. ఇది 250 మైక్రోగ్రాముల సి విటమిన్?ను తీసుకోవడంతో సమానం. 8 వారాల పాటు దీన్ని కొనసాగించారు. ఈ క్రమంలో వారి చర్మంలోని సి విటమిన్ స్థాయిని పరిశీలించారు. చర్మం మందం, సాగే గుణం, అతినీలలోహిత కిరణాల నుంచి రక్షణ సామర్థ్యం, పైపొరలోని కణాల పునరుజ్జీవనం వంటి అంశాలపైనా దృష్టి సారించారు.చర్మం, రక్తంలోని సి విటమిన్ పరిమాణాలకు మధ్య ప్రత్యక్ష సంబంధం ఉన్నట్లు ఈ అధ్యయనంలో తేలింది. సి విటమిన్ పుష్కలంగా ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల రక్తంతో పాటు చర్మంలోనూ ఈ విటమిన్ పరిమాణం పెరుగుతుందని వెల్లడైంది. దానికి తగ్గట్టే కొలాజన్ ఉత్పత్తి, వెలుపలి చర్మపొర పునరుజ్జీవనానికి దోహదపడినట్లు వివరించింది.రక్తం, చర్మంలోని సి విటమిన్?ల పరిమాణం దాదాపు ఒకేలా ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. చర్మంలోని అన్ని పొరల్లోకి ఇది చొచ్చుకెళుతున్నట్లు తొలిసారిగా వారు రుజువు చేశారు. రక్త ప్రసరణ ద్వారా వచ్చే సి విటమిన్?ను శోషించుకోవడంలో చర్మకణాలు చాలా సమర్థంగా వ్యవహరిస్తున్నట్లు తేలింది.సరిపడా అవసరం : రక్తంలో స్థిరంగా సి విటమిన్) స్థాయి ఉండేలా చూడటం చాలా ముఖ్యమని శాస్త్రవేత్తలు తెలిపారు. ఎందుకంటే, ఈ విటమిన్?ను శరీరం ఎక్కువ కాలం నిల్వ చేసుకోదని వారు పేర్కొన్నారు. ఆరోగ్యవంతులు రోజుకు 250 ఎమ్జ మేర తీసుకుంటే రక్తంలో సరిపడా సి విటమిన్ స్థాయి ఉంటుందని చెప్పారు. తాజా పండ్లు, కూరగాయలు, బెర్రీలు, క్యాప్సికమ్?లు, బ్రకోలీలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది.ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు మంచిది.

# చలికాలంలో జుట్టు రాలుతోందా - నిపుణులు సూచిస్తున్న జాగ్రత్తలివే!




శీతాకాలంలో ఉండే చల్లగాలుల వల్ల కేవలం శరీరంలోనే కాదు, శిరోజాల్లో కూడా తేమ శాతం బాగా తగ్గిపోతుంది. ఫలితంగా, జుట్టంతా అట్టకట్టినట్లు పొడిగా మారిపోతుంది. అంతేకాకుండా, కుదుళ్లు బలహీనపడి జుట్టు రాలిపోయే సమస్య ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, చలి బారి నుంచి జుట్టును కూడా సంరక్షించుకుంటూ, కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!తరచూ తలస్నానం వద్దు : కొంతమంది ఏ సీజన్?లో అయినా రోజూ తలస్నానం చేస్తుంటారు. ఇంకొందరు, వారానికి మూడు లేదా నాలుగుసార్లు చేస్తూ ఉంటారు. ఈ క్రమంలో చలికాలంలో తలస్నానం మరీ ఎక్కువగా లేదా తక్కువగా కాకుండా వారానికి రెండుసార్లు చేస్తే సరిపోతుందంటున్నారు నిపుణులు. అలాగే, తలస్నానానికి ఉపయోగించే షాంపూ కూడా జుట్టుకు సరిపడినదై ఉండాలి. వారంలో తలస్నానం ఎన్నిసార్లు చేయాలి అనేది జుట్టు రకం, ఆకృతిని బట్టి ఉంటుందని అధ్యయనం పేర్కొంది.కండిషనింగ్ కూడా : తలస్నానానికి ముందు జుట్టుకు ప్రీవాష్ కండిషనర్స్ (కండిషనర్) తప్పకుండా అప్లై చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల కుదుళ్లు దృఢంగా ఉంటాయి. అలాగే, షాంపూలో ఉండే రసాయనాల ప్రభావం కూడా జుట్టుపై అంతగా ఉండదు.చలికాలంలో ఆరోగ్యంగా ఉండాలా? – ఆహారం విషయంలో ఈ పొరపాట్లు వద్దంటున్న నిపుణులు!అతి వేడి వద్దు : చలికాలంలో వాతావరణం చల్లగా ఉండి, వేడినీటితో స్నానం చేయాలనిపించడం సర్వసాధారణం. అయితే, స్నానానికి బాగా వేడిగా ఉన్న నీళ్లను ఉపయోగించకూడదంటున్నారు నిపుణులు. గోరువెచ్చని నీటిని ఉపయోగించాలట. దీంతో కుదుళ్లు బాగా శుభ్రపడి రక్తప్రసరణ బాగా జరుగుతుందని, దీంతో జుట్టు రాలడం కూడా తగ్గుముఖం పడుతుంది. ఎక్కువ వేడిగా ఉన్న నీటిని ఉపయోగిస్తే చర్మం, జుట్టులోని సహజనూనెల శాతం తగ్గిపోయి పొడిగా, నిర్జీవంగా మారిపోతాయి.డ్రయర్స్ వద్దు! : శిరోజాలకు సంబంధించి ఎక్కువ వేడిని ఉత్పత్తి చేసే వస్తువులు కూడా వాడకపోవడం ఉత్తమం. అంటే, తలను ఆరబెట్టుకోవడానికి డ్రయర్స్, బ్లోయర్స్, స్ట్రయిటనర్స్, కర్లర్స్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువులను వాడకం కూడా వీలైనంత తగ్గించుకోవాలి. టవల్‌తో తుడుచుకుని ఆరబెట్టుకునే విధానానికే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి. అలాగే, కండిషనర్ పెట్టుకున్న తర్వాత వేడి నీళ్లలో ముంచిన టవల్‌ను తలకు చుట్టుకున్నా కుదుళ్లకు మంచి పోషణ అంది బలం చేకూరుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో హెయిర్ డ్రైయర్ లేకుండా జుట్టును ఆరబెట్టుకోవడం వల్ల జుట్టు ఉపరితలాలు బాగా రక్షించబడతాయని అధ్యయనం పేర్కొంది.నూనె కూడా : ఈ కాలంలో శిరోజాలకు ఎంత తరచుగా నూనె పెడితే అంత మేలు. ఇది జుట్టులోని తేమ శాతం ఎక్కువ సమయం నిలిచి ఉండటానికి బాగా ఉపకరిస్తుందంటున్నారు నిపుణులు. అలాగే, తల దువ్వుకోవడానికి ఉపయోగించే దువ్వెన కూడా సరైనది ఎంపిక చేసుకోవాలి. పళ్లు కాస్త దూరంగా, వెడల్పుగా ఉన్నవైతే మేలు.చీూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

TO-DAY TELANGANA
Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం

# నమీబియాతో తలపడేందుకు సిద్ధమవుతోన్న టీమిండియా




టీమిండియా తొలి మ్యాచ్ లో అమెరికాతో తలపడి విజయం సాధించింది. ఇక రెండో మ్యాచ్ లో నమీబియాతో తలపడేందుకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో తొలి మ్యాచ్ లో చోటు దక్కని ఇద్దరి ప్లేయర్లు రెండో మ్యాచ్ లో ఆడే అవకాశం ఉందని వార్తలు వినిపిస్తున్నాయి. కోచ్ గంభీర్ కూడా ఈ ఇద్దరిని ఆడించాలని ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. ప్రాక్టీస్ లో ఈ ఇద్దరు టీమిండియా యాజమాన్యాన్ని ఆకట్టుకున్నారని, అందుకే నమీబియాతో ఆడించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ ఇద్దరు ఎవరో ఇప్పుడు చూద్దాం.. ప్రస్తుతం లీగ్ దశ మ్యాచ్ లు జరగుతున్నాయి. అన్ని జట్లు కూడా తమ స్క్వాడ్ లను బలోపేతం చేసేందుకు బెంచ్ ఆటగాల్లకు కూడా అవకాశాలు ఇవ్వాలని చూస్తోంది. ఈ క్రమంలో టీమిండియా కూడా తమ బెంచ్ బలాన్ని టెస్ట్ చేయాలని చూస్తోంది. అందుకే సూపర్ 8 కు ముందు బెంచ్ ఆటగాళ్లను బరిలోకి దించనుంది. ఫిబ్రవరి 12న ఢిల్లీలో నమీబియాతో జరిగే తదుపరి మ్యాచ్ కు ముందు ప్లేయింగ్ 11లో మార్పు జరగనుంది. తొలి మ్యాచ్ మిస్సయిన ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా జట్టులోకి రావడం ఖాయమైంది. మహ్మద్ సిరాజ్ స్థానంలో బుమ్రా రావొచ్చని భావిస్తున్నారు. కానీ తొలి మ్యాచ్ లో సిరాజ్ అద్భుతంగా ఆకట్టుకున్నాడు. మరి నమీబియాతో సిరాజ్ ను తప్పించే ప్రయత్నం చేస్తారా లేదా అని చూడాలి. అలాగే, రింకూ సింగ్ స్థానంలో సంజూ శాంసన్ కు అవకాశం ఇవ్వవచ్చని తెలుస్తోంది. అమెరికాతో జరిగిన మ్యాచ్ లో రింకూ విఫలమైన సంగతి తెలిసిందే. దీంతో లీగ్ దశలోనే కాంబినేషన్ ప్రయత్నాలు చేసేందుకు గంభీర్ సంచలన నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉంది. బుమ్రా స్థానంలో ప్లేయింగ్ 11లోకి వచ్చిన సిరాజ్.. కీలక దశలో అమెరికా 2 వికెట్లు పడగొట్టి, భారత జట్టును ఆధిక్యంలోకి తీసుకెళ్లాడు. తన 4 ఓవర్లలో 29 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. మరోవైపు రింకూ సింగ్ కేవలం 14 బంతుల్లో 6 పరుగులు మాత్రమే చేశాడు. భారత జట్టు తదుపరి మ్యాచ్ లను పరిశీలిస్తే.. ఫిబ్రవరి 12 న నమీబియాతో, ఫిబ్రవరి 15 న పాకిస్తాన్ జట్టుతో, ఇక చివరి మ్యాచ్ ఫిబ్రవరి 18న నెదర్లాండ్స్ తో తలపడనుంది. ముఖ్యంగా నమీబియాతో మ్యాచ్ లో ప్రయోగాలకే పట్టం కట్టేందుకు గంభీర్ సిద్ధమైనట్లు తెలుస్తుంది. ఆ తర్వాత పాకిస్తాన జట్టుతో మ్యాచ్ జరుగుతుందా లేదా తెలియదు. ఒకవేళ జరిగితే, దాయాదిపై బలమైన జట్టుతో బరిలోకి దిగాలని గంభీర్ చూస్తున్నాడు.



## ఒమన్‌పై జింబాబ్వే విజయం

టీ20 వరల్డ్ కప్ 2026లో భాగంగా శ్రీలంకలోని కొలంబో వేదికగా సోమవారం జరిగిన జింబాబ్వే--ఒమన్ మ్యాచ్‌లో జింబాబ్వే జట్టు అద్భుత ప్రదర్శనతో ఎనిమిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. బౌలింగ్‌లో కట్టుదిట్టమైన ప్రదర్శన, బ్యాటింగ్‌లో ధాటైన ఆటతో ప్రత్యర్థిని చిత్తుగా ఓడించి కీలక పాయింట్లు దక్కించుకుంది. టాస్ గెలిచిన జింబాబ్వే కెప్టెన్ ముందుగా బౌలింగ్ ఎంచుకోవడంతో ఒమన్ జట్టు తొలుత బ్యాటింగ్‌కు దిగింది. అయితే ప్రారంభం నుంచే జింబాబ్వే బౌలర్లు ఒత్తిడి పెంచడంతో ఒమన్ బ్యాటింగ్ పూర్తిగా కుదేలైంది. పవర్‌ప్లేలోనే వికెట్లు వరుసగా పడిపోవడంతో స్కోరు బోర్డు నెమ్మదించింది. టాప్ ఆర్డర్ బ్యాటర్లు పెద్దగా రాణించలేక సింగిల్ డిజిట్ స్కోర్లకే వెనుదిరగడంతో జట్టు కష్టాల్లో పడింది. అమీర్ ఖలీమ్ (5), జతీందర్ సింగ్ (5), హమ్మద్ మీర్జా (0), కరణ్ సోనావాలే (0), వసీమ్ అలీ (3) వరుసగా ఔటవడంతో ఒమన్ 30 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో వినాయక్ శుక్లా మాత్రం ఓ వైపు నిలబడి జట్టును ఆదుకునే ప్రయత్నం చేశాడు. అతడు 28 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. సుఫ్యాన్ మెహమూద్ 25 పరుగులు, నదీమ్ ఖాన్ 20 పరుగులు చేయడంతో కొంతమేర స్కోరు పెరిగింది. వినాయక్ శుక్లా-- సుఫ్యాన్ మెహమూద్ జంట ఆరో వికెట్‌కు విలువైన భాగస్వామ్యం నెలకొల్పినా, మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. దీంతో ఒమన్ జట్టు 19.5 ఓవర్లలో 103 పరుగులకే ఆలౌటైంది. జింబాబ్వే బౌలింగ్ విభాగంలో రిచర్డ్ నగరవ, బ్లెస్సింగ్ ముజరబానీ, బ్రాడ్ ఎవాన్స్ అద్భుతంగా బౌలింగ్ చేసి తలో మూడు వికెట్లు పడగొట్టారు. సికందర్ రజా ఒక వికెట్ సాధించాడు. కట్టుదిట్టమైన లైన్ అండ్ లెంగ్త్‌తో ఒమన్ బ్యాటర్లను పూర్తిగా అదుపులో ఉంచారు. 104 పరుగుల స్వల్ప లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వే ఆరంభం నుంచే దూకుడు ప్రదర్శించింది. ఓపెనర్లు వేగంగా పరుగులు రాబట్టి ఒమన్ బౌలర్లపై ఒత్తిడి తెచ్చారు.

## చరిత్ర సృష్టించిన స్కాట్లాండ్

### - ఇటలీపై 207 పరుగుల భారీ స్కోర్



టీ20 వరల్డ్‌కప్‌లో అనూహ్యంగా అవకాశం దక్కించుకున్న పసికూన స్కాట్లాండ్ చరిత్ర సృష్టించింది. సోమవారం ఇటలీతో జరిగిన మ్యాచ్‌లో స్కాట్లాండ్ 207 పరుగులు చేసింది. దీంతో టీ20 వరల్డ్‌కప్ చరిత్రలో అరుదైన ఘనత సాధించింది. అదీనూ తాము ఈ టోర్నీలో ఆడిన రెండో మ్యాచ్‌లోనే ఈ రికార్డు కొట్టడం విశేషం. మరి ఆ రికార్డ్ ఏంటంటే ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన స్కాట్లాండ్ బ్యాటర్లు ధనాధన్ ఇన్నింగ్స్‌తో రెచ్చిపోయారు. ఓపెనర్ జార్జ్ మున్సీ (84 పరుగులు), బ్రెండన్ మెక్‌ముల్లెన్ (41 పరుగులు, 18 బంతుల్లోనే), మైకెల్ లీస్క్ (22 పరుగులు, 5 బంతుల్లోనే) రఫ్ఫాడించారు. మిచెల్ జోన్స్ (37 పరుగులు) రాణించాడు. స్కాట్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది. దీంతో టీ20 వరల్డ్‌కప్‌లో 200ం పరుగులు చేసిన తొలి అసోసియేట్ టీమ్ (టెస్టు హోదా లేని జట్టు)గా రికార్డు సృష్టించింది. ఈ క్రమంలోనే యూఎస్ఏ (197-3) రికార్డ్‌ను బ్రేక్ చేసింది. 2024లో కెనడాపై యూఎస్ఏ 197-3 స్కోర్ చేసింది. ఈ మ్యాచ్‌కు ముందు ఇదే టీ20 వరల్డ్‌కప్‌లో అసోసియేట్ టీమ్ చేసిన అత్యధిక స్కోర్‌గా ఉంది. తాజాగా ఆ రికార్డ్‌ను స్కాట్లాండ్ బ్రేక్ చేసింది. ఇక మ్యాచ్ విషయానికొస్తే, స్కాట్లాండ్ 73 పరుగుల భారీ తేడాతో నెగ్గి ఈ టోర్నీలో బోణీ కొట్టింది. 208 పరుగుల ఛేదనలో ఇటలీ 16.4 ఓవర్లలో 134 పరుగులు చేసింది. ఛేదనలో తొలి బంతికే ఓపెనర్ జస్టిన్ మోస్కా (0) లీస్క్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. బెన్ మానేటి (52 పరుగులు) హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు. హ్యారీ మానేటి (37 పరుగులు), జేజే సమ్స్ (22 పరుగులు) రాణించినా మాత్రమే రాణించారు. అయితే 12 ఓవర్లు ముగిసేసరికి ఇటలీ 114-3తో పటిష్ఠంగానే నిలిచింది. కానీ, ఆ తర్వాతే అసలు ఆట మొదలైంది. స్కాట్లాండ్ బౌలర్లు పట్టుబిగించి వరుసగా వికెట్లు కూల్చారు. వరుసగా 14 ఓవర్లో ఒకటి, 15వ ఓవర్లో రెండు, 16 ఓవర్లో ఒకటి, 17వ ఓవర్లో రెండు వికెట్లు పడ్డాయి.

## ఐసీసీ ముందు పాకిస్తాన్ గొంతెమ్మ కోరికలు

టి20 ప్రపంచకప్ 2026 ఘనంగా ఆరంభమైంది. ఈసారి 20 జట్లతో టోర్నీ జరుగుతోంది. తొలి రెండు రోజుల్లో పసికూన జట్లు పెద్ద జట్లను దాదాపుగా ఓడించేంత పని చేశాయి. పాకిస్తాన్‌ను నెదర్లాండ్స్.. భారత్‌ను అమెరికా.. ఇంగ్లండ్‌ను నేపాల్ హడలెత్తించాయి. పాకిస్తాన్, ఇంగ్లండ్ అయితే త్రుటిలో ఓటముల నుంచి తప్పించుకున్నాయి. ఒకపక్క టి20 ప్రపంచకప్ జరుగుతుంటే మరోపక్క.. భారత్, పాకిస్తాన్ మ్యాచ్‌పై అనిశ్చితి ఇంకా నెలకొనే ఉంది. భారత్, పాకిస్తాన్ జట్లు గ్రూప్ 'ఎ'లో ఉన్నాయి. ఈ రెండు జట్ల మధ్య ఫిబ్రవరి 15న కొలంబో వేదికగా మ్యాచ్ జరగాల్సి ఉంది. అయితే ఈ మ్యాచ్‌ను తాము బాయ్‌కాట్ చేస్తున్నట్లుగా పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. అయితే ఈ మ్యాచ్ ఆర్థిక విషయాలతో ముడిపడి ఉంది. దాంతో షెడ్యూల్ ప్రకారమే భారత్, పాకిస్తాన్ మ్యాచ్ జరిగేందుకు ఐసీసీ కృషి చేస్తుంది. ఈ క్రమంలో ఐసీసీ మధ్యవర్తిగా.. పీసీబీ, బీసీసీఐల మధ్య సమావేశం జరిగింది. ఈ సమస్యను పరిష్కరించడానికి ఆదివారం (ఫిబ్రవరి 08) ఐసీసీ ప్రతినిధులు లాహోర్‌లో పాకిస్థాన్ క్రికెట్ బోర్డుతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్‌లో పాక్ ప్రభుత్వం తరపున పీసీబీ మూడు ప్రధాన డిమాండ్లను ఐసీసీ ముందు ఉంచింది. అయితే ఈ మూడు డిమాండ్లు పాకిస్థాన్ కోసం కాకుండా, టోర్నమెంట్ నుంచి తప్పుకున్న బంగ్లాదేశ్ కోసం ఉండటం గమనార్హం. బంగ్లాదేశ్‌కు నష్ట పరిహారం చెల్లించడం. టి20 ప్రపంచకప్ నుంచి తప్పుకున్న బంగ్లాదేశ్‌కు నష్టపరిహారం చెల్లించాలంటూ పీసీబీ కోరింది. అంతేకాకుండా ఈ నష్టపరిహారాన్ని భారీ మొత్తంలో ఇవ్వాలంటూ డిమాండ్ చేసింది. ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్ ఆడకపోయినా.. ఆ జట్టు ప్లేయర్లకు మ్యాచ్ ఫీజులను చెల్లించాలంటూ కోరిందని సమాచారం. ఇది కాస్త విడ్డూరంగా అనిపిస్తుంది. వారు ఆడకపోయినా ఆడినట్లుగా భావించి పార్టిసిపేషన్ ఫీజును చెల్లించడం ఏంటంటూ ఐసీసీ అధికారులు ముక్కన వేలేసుకున్నట్లు సమాచారం. భవిష్యత్తులో ఐసీసీ టోర్నీలను బంగ్లాదేశ్‌లో హోస్ట్ చేసేలా హామీ ఇవ్వాలని పాకిస్తాన్ కోరినట్లు సమాచారం. 2026 టి20 ప్రపంచకప్ నుంచి బంగ్లాదేశ్ తప్పుకోవడంతో ఐసీసీ ఆగ్రహంతో ఉంది. కొన్నేళ్ల పాటు బంగ్లాదేశ్‌లో ఎటువంటి ఐసీసీ టోర్నీలను నిర్వహించకూడదనే ఉద్దేశంలో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ ఈ డిమాండ్ చేయడం విచిత్రం. ఈ మూడు డిమాండ్లతో బంగ్లాదేశ్ ప్రజల దృష్టిలో హీరోల్లా నిలవాలనే ఉద్దేశంలో పాకిస్తాన్ ఉన్నట్లు స్పష్టంగా అర్థం అవుతుంది.



## వైభవ్ సూర్యవంశీని టీమిండియాలోకి తీసుకోండి

### ౧ కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ డిమాండ్

టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీని అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడించాలని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ డిమాండ్ చేశాడు. అద్వితీయమైన ప్రదర్శనతో అదరగొడుతున్న ఈ 14 ఏళ్ల కుర్రాడిని వీలైనంత త్వరగా భారత సీనియర్ జట్టులోకి తీసుకోవాలని ట్వీట్ చేశాడు. అండర్ 19 ప్రపంచకప్ 2026లో భాగంగా ఇంగ్లండ్‌తో జరిగిన ఫైనల్లో వైభవ్ సూర్యవంశీ భారీ శతకంతో చెలరేగిన సంగతి తెలిసిందే. 80 బంతుల్లో 15 ఫోర్లు, 15 సిక్స్‌లతో 175 పరుగులు చేసిన వైభవ్ సూర్యవంశీ.. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుతో పాటు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్ గెలుచుకున్నాడు. 15 సిక్స్‌లు, 15 ఫోర్లతోనే 150 పరుగులు చేసిన వైభవ్ సూర్యవంశీపై సోషల్ మీడియా వేదికగా ప్రశంసల జల్లు కురుస్తోంది.





## కోలుకుంటున్న బుమ్రా, అభిషేక్ శర్మ

టీ20 వరల్డ్ కప్ 2026ను టీమిండియా విజయంతో ప్రారంభించింది. అయితే అతికష్టమ్మీద తొలి మ్యాచులో అమెరికాపై భారత జట్టు 29 పరుగుల తేడాతో నెగ్గిందని తెలిసిందే. అయితే నమీబియాతో మ్యాచ్‌కు ముందు టీమిండియాకు ఓ సవాల్ ఎదురైంది. తరువాత మ్యాచ్‌లో గత మ్యాచ్ స్టార్ కు అవకాశం దక్కపోవచ్చు. మహమ్మద్ సిరాజ్ తరువాత మ్యాచ్ ఆడే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. అభిషేక్ శర్మ ఆరోగ్యం కూడా బాగాలేదని, మరోవైపు జస్ప్రీత్ బుమ్రా కూడా అనారోగ్యం కారణంగానే తొలి మ్యాచ్ ఆడలేదని తెలిసిందే. భారత క్రికెట్ జట్టు లో వరుస విజయాలు సాధిస్తున్న జట్టుగా నిలిచింది. గత వరల్డ్ కప్ లో ఒక్క ఓటమి కూడా లేకుండా రోహిత్ శర్మ జట్టుకు ట్రోఫీని అందించాడు. ఈ వరల్డ్ కప్ తొలి మ్యాచులో భారత బ్యాటర్లు అమెరికా బౌలర్లను ఎదుర్కోలేక ఇబ్బంది పడ్డారు. అయితే కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌ను మినహాయిస్తే, మరే ఇతర బ్యాటర్ అంతగా రాణించలేదు. అభిషేక్ శర్మ, శివమ్ దూబే గోల్డెన్ డక్ కాగా, అభిషేక్ ఆ తర్వాత ఫీల్డింగ్ చేయడానికి కూడా ఫీల్డ్ లోకి దిగలేదు. అభిషేక్ ఇంకా పూర్తిగా కోలుకోలేదని అతడికి కడుపునొప్పి, అస్వస్థత అని సూర్యకుమార్ ధృవీకరించాడు. వాతావరణం కారణంగా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు జ్వరంతో బాధ పడుతున్నాడు. మరోవైపు అభిషేక్ పరిస్థితి దాదాపు అంతేనని సూర్యకుమార్ చెప్పాడు. అయితే, అభిషేక్‌కు కడుపు నొప్పి ఉందని, నెక్ట్స్ మ్యాచ్ నమీబియాతో బరిలోకి దిగుతాడని



TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక · నిజం మా నైజం



# ప్రేమికుల రోజున చరణ్ మాస్ ట్రీట్!

## 'పెద్ది' సెకండ్ సింగిల్‌కు ముహూర్తం..

మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'పెద్ది'పై అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ రూరల్ స్పోర్ట్స్ డ్రామా నుంచి రాబోయే ప్రతి అప్‌డేట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన తొలి పాట 'చికిరి చికిరి' సృష్టించిన ప్రభంజనం అంతా ఇంతా కాదు. ఇప్పుడు ఈ చిత్రం నుంచి రెండో పాట విడుదలకు మేకర్స్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఫిలింనగర్ వర్గాల సమాచారం ప్రకారం 'పెద్ది' రెండో పాటను ప్రేమికుల దినోత్సవం (వాలంటైన్స్ డే) సందర్భంగా ఈ నెల 14న విడుదల చేయాలని చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది. ఈ పాట రామ్‌చరణ్ క్యారెక్టర్‌ను పరిచయం చేసే పవర్‌ఫుల్ ఇంట్రడక్షన్ సాంగ్‌గా ఉండబోతోందని సమాచారం. చరణ్ మాస్ ఎనర్జీని, పాత్ర స్వభావాన్ని గ్రాండ్‌గా ఎలివేట్ చేసేలా ఈ గీతాన్ని సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ స్వరపరిచినట్లు తెలుస్తోంది. ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ ఈ పాటకు నృత్యాలు సమకూర్చడం అంచనాలను మరింత పెంచుతోంది. ఈ పాటలో చరణ్ డాన్స్ మూమెంట్స్ అభిమానులకు కనుల పండుగ చేయనున్నాయని టాక్ వినిపిస్తోంది.

వాస్తవానికి ఈ పాటను సంక్రాంతి కానుకగా విడుదల చేయాలని భావించినప్పటికీ, కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. ఇప్పుడు వాలంటైన్స్ డేకి రిలీజ్ చేయాలనే నిర్ణయం సినిమాపై మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. దర్శకుడు బుచ్చిబాబు సైతం ఈ పాట అభిమానులకు ఒక బ్లాస్ట్‌లా ఉంటుందని సంకేతాలు ఇచ్చారు.

# హైదరాబాదులో సమావేశమైన అల్లు అర్జున్ అభిమాన సంఘం సభ్యులు




అసోసియేషన్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు, అభిమానుల మధ్య ఐక్యతను పెంపొందేంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు హైదరాబాద్‌లో నిన్న విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల కమిటీ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శివ శంకర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అంజి యాదవ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. రాబోయే రోజుల్లో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లా, మండల, టౌన్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు వారు ప్రకటించారు. అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు సమావేశంలో స్టేట్ లెవల్ కమిటీతో పాటు జిల్లా, టౌన్ స్థాయి కమిటీల ఏర్పాటు అంశంపై చర్చించారు. ఈ కమిటీలు భవిష్యత్తులో ఫ్యాన్స్ అసోసియేషన్ కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తాయని నేతలు తెలిపారు. అలాగే ఫ్యాన్స్ అసోసియేషన్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం, అభిమానుల మధ్య ఐక్యతను పెంపొందించడం వంటి లక్ష్యాలతో ప్రణాళికలు రూపొందించారు. అల్లు అర్జున్ ప్రతిభ, క్రమశిక్షణ, విలువలను ప్రతిబింబించేలా అసోసియేషన్ కార్యకలాపాలు ఉండాలని వారు సూచించారు. టాలీవుడ్‌లో ఇప్పటికే చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, మహేష్ బాబు, ఎన్టీఆర్, ప్రభాస్ వంటి స్టార్ హీరోలకు ఫ్యాన్స్ అసోసియేషన్స్ ఉన్నాయి. కొన్నేళ్లుగా అవి సక్రమంగా కొనసాగుతున్నాయి. ఇప్పుడు పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ కూడా తన అభిమానుల కోసం ప్రత్యేకంగా బలమైన ఫ్యాన్స్ సైన్యాన్ని సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇక 'పుష్ప 2' విడుదల సమయంలో సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన సందర్భంగా అల్లు అర్జున్ తరఫున ప్రజలకు విషయాలను సమర్థవంతంగా చేరవేసే వ్యవస్థ బలహీనంగా కనిపించిందనే చర్చ కూడా జరిగింది. ఈ నేపథ్యంలో ఫ్యాన్స్ అసోసియేషన్‌ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని అల్లు అర్జున్ గుర్తించారని అభిమానులు భావిస్తున్నారు.

# 2027 సంక్రాంతికి సోగ్గాళ్లు...

## అన్నపూర్ణ స్టూడియోస్ ఆసక్తికర అప్ డేట్




కింగ్ నాగార్జున అభిమానులకు అన్నపూర్ణ స్టూడియోస్ అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చింది. 'బంగార్రాజు' ఫ్రాంచైజీలో రాబోయే సినిమా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నేపథ్యంలో, ఏకంగా రిలీజ్ డేట్‌నే ప్రకటించి ఆశ్చర్యపరిచింది. 2027 సంక్రాంతి కానుకగా జనవరి 15న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు అధికారికంగా వెల్లడించింది. ఆదివారం అన్నపూర్ణ స్టూడియోస్ తమ సోషల్ మీడియా ఖాతాలో ఒక ఆసక్తికర పోస్ట్ చేసింది. "వాసివాడి తస్సాదియ్యా.. వచ్చే 15వ్త జనవరి 2027 సంక్రాంతికి సోగ్గాళ్లు వస్తే పండగ ఇంకా కలర్ ఫుల్‌గా ఉంటాది కదా? డేట్ మార్క్ చేసుకోండి" అంటూ పేర్కొంది. ఈ పోస్ట్‌తో, ఇది 'సోగ్గాడే చిన్నినాయనా', 'బంగార్రాజు' చిత్రాల వరుసలో రాబోయే సినిమా అని స్పష్టమైంది. 'బంగార్రాజు' సినిమాలో నాగార్జున ఉపయోగించిన "వాసివాడి తస్సాదియ్యా" అనే డైలాగ్ ఎంత పాపులర్ అయిందో తెలిసిందే. గత చిత్రాలకు దర్శకత్వం వహించిన కల్యాణ్ కృష్ణ కురసాలనే ఈ ప్రాజెక్టును కూడా డైరెక్ట్ చేయనున్నట్లు తెలుస్తోంది. అయితే ఈసారి 'సోగ్గాళ్లు' (బహువచనం) అని పేర్కొనడంతో నాగార్జునతో పాటు అక్కినేని నాగచైతన్య లేదా అఖిల్ కూడా నటించవచ్చనే ప్రచారం ఊపందుకుంది. ఇదే జరిగితే అక్కినేని అభిమానులకు పండగే అని చెప్పాలి. దాదాపు ఏడాది ముందుగానే 2027 సంక్రాంతి వంటి కీలకమైన ఫెస్టివల్ స్లాట్‌ను ఖరారు చేయడం ఇండస్ట్రీలో ఆసక్తి రేపుతోంది. అప్పటికే ఆ పండగ బరిలో ఇతర సీనియర్ హీరోల సినిమాలు కూడా ఉన్నట్లు వార్తలు వస్తుండటంతో బాక్సాఫీస్ వద్ద పోటీ రసవత్తరంగా ఉండే అవకాశం ఉంది. సినిమా టైటిల్, పూర్తి నటీనటుల వివరాలపై అధికారిక ప్రకటన కోసం ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు.

# ఇమాన్వి క్రేజ్..

## తొలి సినిమా విడుదల

ఎటువంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టే అమ్మాయిలకు హీరోయిన్గా అవకాశం మొదట చిన్న సినిమాలలోనే లభిస్తుంది. ఇది అందరికీ తెలిసిన విషయమే. ఒకవేళ బ్యాక్ గ్రౌండ్ ఉంటే మాత్రం స్టార్ హీరోల సినిమాలలో అవకాశాలు లభిస్తాయి. కానీ ఇక్కడ ఒక సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్ కి సెలబ్రిటీలతో పెద్దగా టచ్ లేకపోయినా ఏకంగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తో తొలిసినిమా చేసే అవకాశం లభించడంతో యావత్ సినీ పరిశ్రమ ఒక్కసారిగా ఆశ్చర్యపోయింది. అసలు ఆమెను ఎవరు? ఎందుకు ఆమెను ఎంపిక చేసుకున్నారు? ఆమెలో ఉన్న స్పెషాలిటీ ఏంటి? ఎక్కడి నుంచి పట్టుకొచ్చారు? ఇలా పలు రకాల అనుమానాలు వ్యక్తం చేశారు. వాస్తవానికి హీరోయిన్స్ ని ఎంపిక చేసుకునే విషయంలో డైరెక్టర్ హను రాఘవపూడి ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఉంటారు ముఖ్యంగా ఆయన హీరోయిన్స్ ను ఎంపిక చేసుకునే విధానం కూడా అందరిని ఆలోచింపచేస్తుంది. ఎందుకంటే ఆయన ఇదివరకే సీతారామం సినిమాలో మృణాల్ ఠాకూర్ ను ఎంపిక చేసుకొని ఆమెకు ఊహించని పాపులారిటీ అందించారు. ముఖ్యంగా తన అద్భుతమైన నటనతో అందరిని మెప్పించింది. పైగా ఆ పాత్రకు మృణాల్ తప్ప మరొకరు నటించలేరు అనే అభిప్రాయానికి వచ్చారు. అలాంటి ఈయన ఇప్పుడు సోషల్ మీడియా ఇన్ఫ్లు యెన్సర్ సినిమాలో హీరోయిన్ గా ఎంపిక చేయడంతోనే మొదట్లో అనుమానాలు వ్యక్తమైనా.. ఈమె ఇంస్టా ప్రొఫైల్ చూసిన తరువాతే అందరూ నిర్ధారణకు వచ్చేశారు..

దీనికి తోడు ఆమె ముఖ కవళికలు కూడా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. పైగా ఈమె గొప్ప క్లాసికల్ డాన్సర్ కూడా. ఇక ఈమె థియేటర్ లో తెరపై చేయబోయే సందడి కోసం అభిమానులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు.. ఇదిలా ఉండగా రెబల్ స్టార్ ప్రభాస్ సినిమాలో అవకాశం లభించడమే ఒక గొప్ప అవకాశం అయితే ఇంకా ఈ సినిమా విడుదల కానేలేదు అప్పుడే మరో బడా ప్రాజెక్టులో అవకాశం లభించడంతో ఇమాన్వి క్రేజ్ మామూలుగా లేదుగా అంటూ అభిమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు.



# స్పిరిట్ నుంచి ప్రకాశ్ రాజ్ తప్పుకున్నారా..?

ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో రూపొందుతున్న 'స్పిరిట్' నుంచి తాజాగా ఓ కీలక వార్త సోషల్ మీడియాలో హాల్ చల్ చేస్తోంది. ముఖ్యంగా ప్రభాస్ కెరీర్‌లో తొలిసారి ఐపీఎస్ పాత్రలో నటిస్తున్నాడన్న టాక్‌తో ఈ మూవీపై ఆసక్తి మరింత పెరిగింది. ఈ సినిమా నుంచి ప్రకాశ్ రాజ్ తప్పుకున్నట్లు పుకార్లు షికారు చేస్తున్నాయి. గతంలో ప్రభాస్ – ప్రకాశ్ రాజ్ మధ్య సన్నివేశాలతో షూటింగ్ కూడా మొదలైందని టాక్ వచ్చింది. కానీ ఇప్పుడు తాజాగా జరుగుతున్న ప్రచారం ప్రకారం.. ప్రకాశ్ రాజ్ ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఇందులో నిజమెంత అన్నది ఇంకా అధికారికంగా తెలియాల్సి ఉంది. గతంలో విడుదలైన వాయిస్ టీజర్ ద్వారా ప్రకాశ్ రాజ్ పాత్రకు సినిమాలో కీలక ప్రాధాన్యం ఉంటుందని అభిమానులు భావించారు. ఈ నేపథ్యంలో ఆయన తప్పుకున్నారనే వార్త నిజమైతే మూవీపై ప్రభావం పడే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. మరి ఈ వదంతులపై మేకర్స్ ఎలా స్పందిస్తారో చూడాలి. ఇక ఈ క్రేజీ ప్రాజెక్ట్ విడుదల తేదీ విషయానికి వస్తే.. 2027 మార్చి 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు ఇప్పటికే చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ మూవీలో ప్రభాస్ సరసన తృప్తి దిమ్రి హీరోయిన్‌గా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ కీలక పాత్రలో కనిపించనున్నాడు. ఈ మూవీకి హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తుండగా, భద్రకాళి పిక్చర్స్, టీ – సిరీస్ బ్యానర్లపై నిర్మాణం జరుగుతోంది.



# 3 నెలల తేడా.. రెండు చిత్రాలతో రౌడీ హీరో..

విజయ్ దేవరకొండ అభిమానులకు 2026 నిజంగా ఒక మెమొరబుల్ ఇయర్ కాబోతోంది. తనదైన మేనరిజంతో 'రౌడీ హీరో'గా ముద్ర వేయించుకున్న విజయ్, ఈ ఏడాది కేవలం మూడు నెలల వ్యవధిలోనే రెండు భారీ పాన్ ఇండియా చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద సందడి చేయనున్నారు. భిన్నమైన కథా నేపథ్యాలు, క్రేజీ కాంబినేషన్లతో రాబోతున్న ఈ సినిమాల అప్‌డేట్స్ ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ఈ ఏడాదంతా రౌడీ మేనియా కొనసాగడం ఖాయంగా కనిపిస్తోంది.

'రణబాలి'తో మళ్ళీ టాక్సీవాలా మ్యాజిక్: విజయ్ దేవరకొండ మరియు దర్శకుడు రాహుల్ సంకృత్యన్ కాంబినేషన్లో గతంలో వచ్చిన 'టాక్సీవాలా' ఎంతటి విజయాన్ని అందుకుందో మనందరికీ తెలిసిందే. ఇప్పుడు వీరిద్దరూ కలిసి మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో 'రణబాలి' అనే ప్రతిష్టాత్మక సినిమాతో రాబోతున్నారు. ఈ సినిమాపై అంచనాలు పెరగడానికి మరో ప్రధాన కారణం, ఇందులో విజయ్ సరసన రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తుండటం. వీరిద్దరి ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీకి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్ మరియు టీజర్ యూట్యూబ్‌లో రికార్డులు సృష్టిస్తూ ఫ్యాన్స్‌కు గూస్‌బంప్స్ తెప్పిస్తున్నాయి. పక్కా కమర్షియల్ మరియు ప్యాషనేట్ ఎలిమెంట్స్‌తో రూపొందుతున్న ఈ చిత్రం సెప్టెంబర్ 11న థియేటర్లలో సందడి చేయనుంది. 'రౌడీ జనార్ధన'..

రవికిరణ్ కోలా డ్రీమ్ ప్రాజెక్ట్: సెప్టెంబర్‌లో రణబాలి అల్లరి ముగియకముందే, డిసెంబర్ నెలలో 'రౌడీ జనార్ధన' సినిమాతో విజయ్ మరోసారి థియేటర్లకు రాబోతున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రానికి రవికిరణ్ కోలా దర్శకత్వం వహిస్తున్నారు. ఇది రవికిరణ్ కోలాకు ఒక డ్రీమ్ ప్రాజెక్ట్ కావడంతో, ఆయన ఈ సినిమాను ఒక బ్లాక్ బస్టర్ ప్రామిస్‌తో తెరకెక్కిస్తున్నారు. ఇటీవల విడుదలైన ఈ సినిమా టీజర్ కూడా పాన్ ఇండియా స్థాయిలో అందరి దృష్టిని ఆకర్షించింది. రణబాలిలో ఒకలా కనిపిస్తే, రౌడీ జనార్ధనలో విజయ్ పూర్తి వైవిధ్యమైన పాత్రలో కనిపించబోతున్నారు. ఇలా స్వల్ప వ్యవధిలో రెండు విభిన్నమైన పాత్రలతో మెప్పించడం విజయ్ దేవరకొండకే సాధ్యమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. బాక్సాఫీస్ వద్ద రౌడీ హీరో ప్రభంజనం : మొత్తానికి 2026లో విజయ్ దేవరకొండ తన సినిమాలతో టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద జాతర చేయబోతున్నారు. మూడు నెలల గ్యాప్‌లో రెండు భారీ ప్రాజెక్టులను రిలీజ్ చేయడం సాహసమే అయినా, ఆ సినిమాల కంటెంట్ మీద ఉన్న నమ్మకంతో చిత్ర యూనిట్ ముందుకు వెళ్తోంది. రాహుల్ సంకృత్యన్ మేకింగ్ స్టైల్, రవికిరణ్ కోలా విజన్..

